నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
1
వరంగల్
శుక్రవారం | ఏప్రిల్ 26, 2024 | www.navatelangana.com

ఉపాధిహామీ పనుల్లో కూలీల భాగస్వామ్యం పెంచాలి : డీఆర్డిఓ కౌసల్యదేవి



నవతెలంగాణ-ఖానాపురం

ఉపాధిహామీ పనుల్లో శ్రమశక్తి సంఘాల సభ్యుల భాగస్వామ్యంపెంచి పథకాన్ని సద్వినియోగం చేసుకునేలా కూలీలను చైతన్యవంతం చేయాలని డిఆర్డిఓ జంగం కౌసల్య దేవి పేర్కొన్నారు. గురువారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఉపాధి హామీ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులతో ఏర్పాటుచేసిన సమావేశంలో డీఆర్‌డీవో మాట్లాడుతూ ప్రతిరోజు జరిగే ఉపాధి హామీ పనులకు కూలీలు తక్కువగా హాజరవుతున్నారని, కూలీలను పెంచాలని ఉపాధిహామీ సిబ్బంది పనితీరుపై అసహనం వ్యక్తం చేశారు. పనిచేసే కూలీలకు రోజుకు రూ.280 నుండి రూ.300 లు కూలీ పడేవిధంగా కొలతలు ఇవ్వాలని టెక్నికల్ అసిస్టెంట్లను ఆదేశించారు. వేసవికాలంలో ఎండ తీవ్రత ఎక్కువగా ఉండడంతో ఉదయం 10 గంటల లోపు పనులను ముగించుకోవాలని అన్నారు. ఉపాధి హామీ పనులు జరిగే ప్రదేశాలలో కనీస మౌలిక సదుపాయాలు కూలీలకు ఏర్పాటు చేయాలని అన్నారు. ఉపాధి హామీ ఉద్యోగస్తుల వేతనాలు గ్రామాలలో పనిచేసే ఉపాధి హామీ కూలీల పై ఆధారపడి ఉంటాయనే విషయాన్ని గుర్తు చేశారు. అనంతరం పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో పోలింగ్ బూత్‌లో కనీస సౌకర్యాలు ఏర్పాటు చేయాలన్నారు. ప్రశాంతమైన వాతావరణంలో ఎన్నికలు జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని పంచాయతీ కార్యదర్శులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఈగల భారతి, ఏపీవో సునీత, ఎంపీఓ పసరగొండ రవి, ఈసీ అరుణ్, టెక్నికల్ అసిస్టెంట్లు వీరబాబు, రవి, పంచాయతీ కార్యదర్శులు రజిత, సుప్రజ, అనిత, హైమ, ఉష, అమీద బేగం, స్రవంతి, శ్యామల, యుగేందర్, సురేష్, రాంబాబు, బాలు, సుధాకర్, రవి, జనార్ధన్‌లతోపాటు ఫీల్డ్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

ఫిర్యాదులకై పరిశీలకులను సంప్రదించాలి

నవతెలంగాణ-వరంగల్

వరంగల్ ఎస్సీ పార్లమెంట్ నియోజకవర్గంలో ఎన్నికల అంశాలకు సంబంధించి ప్రజలు, ప్రజాప్రతి నిధులు, ఆయా పార్టీలు, అభ్యర్థులు ఎన్నికల సాధారణ పరిశీలకులకు ఫిర్యాదు చేయవచ్చని రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ పి.ప్రావీణ్య పేర్కొన్నారు. వరంగల్ ఎస్సీ పార్లమెంట్ నియోజకవర్గం లోని స్టేషన్‌ఘనపూర్, పాలకుర్తి, పరకాల, వరం గల్ పశ్చిమ, తూర్పు, వర్ధన్నపేట, భూపాలపల్లి మొత్తం ఏడు అసంబ్లీ సెగ్మెంట్‌లకు సంబందించి ఫిర్యాదులు ఎన్నికల సాధారణ పరిశీలకులు బండారి స్వాగత్ రణవీర్ చంద్, మొబైల్ నంబర్ 8247524267 కు, అదేవిధంగా ఎన్నికల పోలీసు పరిశీలకులు నవీన్ సాయిని, ఐపీఎస్ మొబైల్ నంబర్ 9855127500 కు ఎన్నికల సంబంద అంశాలపై ఫిర్యాదులు చేయవచ్చని కలెక్టర్ అన్నారు.

మోడీ ప్రభుత్వాన్ని తరిమికొట్టాలి

- **నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి**

నవతెలంగాణ-నర్సంపేట



అబద్ధపు మాటలతో పాలన సాగిస్తున్న ఢిల్లీ నుంచి మోడీ ప్రభుత్వాన్ని తరమికొట్టాలని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారు. గురువారం కాంగ్రెస్ కార్యాలయంలో పట్టణానికి చెందిన మాజీ వార్డు సభ్యులు గండి గిరిధర్‌తో పాటు 30 కుటుంబాలు దొంతి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వరంగ సంస్థలను కార్పొరేటర్‌లకు అమ్మి దేశాన్ని అధోగతి పాలు చేసిన మోడీ ప్రభుత్వానికి పార్లమెంట్ ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పాలన్నారు. నాడు కాంగ్రెస్ నేతృత్వంలోని యుపీఏ ప్రభుత్వం తీసుకొచ్చిన ఉపాధి హామీ పథకాన్ని నేడు బీజేపీ ప్రభుత్వం నిర్వీర్యం చేస్తుందన్నారు. యేడాదికి కనీసం వందరోజుల పనికి 42 రోజులకు మించి కూలీలకు పని కల్పించలేదన్నారు. దేశంలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తే వంద రోజుల పాటు రూ.400 కూలి కల్పిస్తామన్నారు. పదేండ్ల కేసీఆర్ పాలనలో తెలంగాణ రాష్ట్రం సర్వ నాశనమైందని అన్ని రకాలుగా దోచుకున్నారని విమర్శించారు. అక్రమాలు, అప్పులు తప్పా కేసీఆర్ చేసిందేమి లేదన్నారు. రాహుల్ గాంధీ ప్రధానికావడం ఖాయమని అధికారంలోకి వచ్చిన వెంటనే ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తామన్నారు.

మహబూబాబాద్ పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి పోరిక బలరాంనాయక్‌ను అధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ సభ్యులు పెండెం రామానంద్, కాంగ్రెస్ జిల్లా అధికార ప్రతినిధి తక్కెళ్లపెల్లి రవీందర్‌రావు, నాయకులు పాలాయి శ్రీనివాస్, భానోతు లక్ష్మణ్ నాయక్, వేముల సాంబయ్య, చింతల సాంబరెడ్డి, ఎర్ర యాకూబ్ రెడ్డి, బాణాల శ్రీనివాస్, ప్రసన్న, యూత్ కాంగ్రెస్ ప్రధాన కారదర్శి తమ్మలపెల్లి సందీప్, కాంగ్రెస్ పట్టణ ఉపాధ్యక్షులు కొంకీస మధన్ కుమార్, పంబి వంశీ కృష్ణ, పేరం బాబురావు, దండెం రతన్ కుమార్, కొయ్యడి సంపత్, మైదం రాకేష్, మేడం కుమార్ తదితరులు పాల్గొన్నారు.

పరిశుభ్రతతోనే మలేరియా నివారణ

నవతెలంగాణ-ఖానాపురం



అపరిశుభ్ర వాతావరణంలోనే దోమలు పెరిగి తద్వారా ప్రజలకు మలే రియా సోకుతుందని, మలేరియా నివారణకు పరిశుభ్రత ఒకటే మార్గమని మండల వైద్య అధికారి డాక్టర్ జ్యోతి అన్నారు. ఈ సందర్భంగా వారు ప్రపంచ మలేరియా నివారణ దినోత్సవంలో భాగంగా గురువారం మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మలేరియా పై అవగాహన కార్యక్ర మాన్ని నిర్వహించారు. అనంతరం డాక్టర్ జ్యోతి మాట్లాడుతూ దోమకా టుతోనే మలేరియా వస్తుందని, మన పరిసరాలను పరిశుభ్రంగా ఉంచు కుంటే మలేరియా వ్యాధి కారక దోమల వ్యాప్తిని నివారించవచ్చునన్నారు. కార్యక్రమంలో గ్రామీణ వైద్యులు రాకేష్, సతీష్, స్టాఫ్ నర్స్ మంగమ్మ, హెల్త్ సూపర్వైజర్ రామలింగయ్య, దీపిక, హెల్త్‌అసిస్టెంట్ గోడిశాల భాస్కర్, రాంప్రసాద్ రెడ్డి ఏఎన్‌ఎంలు విజయరాణి, విజయ, జ్యోతి, రాగం సునీత, కొమ్మురజిత, ఆశ కార్యకర్తలు సులోచన, వెంకటమ్మ కావేరి,పార్వతి తదితరులు పాల్గొన్నారు.

పీఏసీఎస్ చైర్మన్‌గా బొబ్బల రమణారెడ్డి

నవతెలంగాణ-నర్సంపేట



నర్సంపేట పీఏసీఎస్ చైర్మన్‌గా బొబ్బాల రమణారె డ్డి ఎన్నికైయ్యారు. చైర్మన్ మురాల మోహన్‌రెడ్డిపై మెజార్టీ సభ్యులు పెట్టిన అవిశ్వాసం నెగ్గినట్లు డీసీవో ఇటీవల ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. కాగా గురువారం తాజా చైర్మన్ ఎన్నిక ప్రక్రియకు డీసీవో సంజీవరెడ్డి ఎన్నికల అధికారిగా వ్యవహించారు. సొసైటీలో 13 మంది సభ్యులకుగాను 9 మంది మెజార్టీ సభ్యులు బొబ్బాల రమణారెడ్డిని చైర్మన్‌గా ఎన్నుకున్నట్లు ప్రకటించారు.తదుపరి పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డిని చైర్మన్ రమణారెడ్డి కలుసుకున్నారు. చైర్మన్ రమణా రెడ్డిని, సొసైటీ పాకల సభ్యులు మెరుగు శ్రీనివాస్, గుజ్జుల మాధవరెడ్డి, బైరి జనార్ధన్ రెడ్డి, దామెర రవి, భానోతు లక్ష్మణ్, తిరుపతిని ఎమ్మెల్యే అభిందించారు.

ఈ సందర్భంగా కాంగ్రెస్ జిల్లా అధికార ప్రతినిధి తక్కెళ్లపెల్లి రవీందర్ రావు, పీసీసీ సభ్యులు పెండెం రామానంద్, వేముల సాంబయ్య, శ్రీనివాస్, మహిళా కాంగ్రెస్ జిల్లాఅధ్యక్షురాలు కర్నాటి పార్వతమ్మ, బానోతు లక్ష్మణ్, కత్తికిరణ్, నిరంజన్‌రెడ్డి, గాజుల రమేష్, సాంబయ్య పాల్గొన్నారు.

మహిళలకు శిక్షణతో ఉపాధి అవకాశాలు మెండు

నవతెలంగాణ-నెక్కొండ



జిల్లా గ్రామీణ అభివద్ధి సంస్థ ద్వారా మహిళలకు శిక్షణతో పాటు ఉపాధి అవకాశాలు మెండుగా కల్పిస్తున్నట్లు డీఆర్‌డీఓ కౌసల్యాదేవి అన్నారు. నెక్కొండలో ఐకేపీ కార్యాలయంలో పాఠశాల విద్యార్థుల యూనిఫామ్ కుట్టుటకు మహిళలకు ఏర్పాటు చేసిన శిక్షణ, సూచనల కార్యక్రమానికి డిఆర్డిఓ హాజరై శిక్షకులతోపాటు మహిళలకు పలు సూచనలు, మెలకువలు సూచించారు. ఈ సందర్భంగా డిఆర్‌డిఓ మాట్లాడుతూ స్కూల్ యూనిఫామ్ కుట్టుతున్నప్పుడు సభ్యులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి వివరించారు. పాఠశాల విద్యార్థులకు యూనిఫామ్స్ కుట్టేక్రమంలో శిక్షకులు సూచించిన విధంగా తగిన కొలతల ప్రకారం జాగ్రత్తగా కుట్టాలన్నారు. శిక్షణ పొందుతూ కుట్టు క్రమంలో దుస్తువులను కటింగ్‌చేయు విధానంలో అందరూ శిక్ష పొంది నైపుణ్యం పెంపొందించుకోవాలన్నారు. కార్యక్రమంలో అడిషనల్ డిఆర్డిఓ రేణుకాదేవి, ఎంపీడీవో ప్రవీణ్ కుమార్, డిపిఎంభవాని, ఏపిఎం శ్రీని వాస్, ఏపీఓ జాకబ్, మండల సమాఖ్య అధ్యక్షురాలు లావణ్య, సీసీ లు రవీందర్, ఏకాంబ్రం, శారద, మాణిక్యం, వెంకట్, ట్రైనర్లు యమున, కోకిల, వెంకటేశ్వర్లు, శ్వేత, శ్రీనివాస్, నెక్కొండ, దీక్షకుంట గ్రామాల సభ్యులు పాల్గొన్నారు.

పట్టభద్రుల నియోజకవర్గం ఎన్నికలకు షెడ్యూల్ విడుదల

- మే 2న నోటిఫికేషన్
- మే 27న పోలింగ్
- జూన్ 5న ఓట్ల లెక్కింపు
- కాంగ్రెస్ అభ్యర్థిగా తీన్మార్ మల్లన్న



నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

వరంగల్, నల్గొండ, ఖమ్మం పట్టభద్రుల నియోజకవర్గం ఎన్నికలకు ఎన్నికల సంఘం నోటిఫికేషన్ జారీ చేసింది. గత ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థిగా పోటీ చేసిన పల్లా రాజేశ్వర్‌రెడ్డి తీవ్రపోటీ నేపథ్యంలో గెలిచారు. నాడు అధికారంలో ఉన్నా 'పల్లా' గెలుపు అతికష్టంగా మారింది. జనగామ నియోజకవర్గంలో బీఆర్ఎస్ అభ్యర్థిగా పోటీ చేసిన పల్లా రాజేశ్వర్‌రెడ్డి ఎమ్మెల్సీగా గెలవడంతో ఇక్కడ ఎన్నికలు అనివార్యమయ్యాయి. ఈసారి ప్రతిపక్ష పాత్రలో బీఆర్ఎస్ గట్టి అభ్యర్థిని రంగంలోకి దించాలని భావిస్తుంది. కాంగ్రెస్ పార్టీ తన అభ్యర్థిగా తీన్మార్ మల్లన్నను ప్రకటించింది. గత ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి పల్లా రాజేశ్వర్‌రెడ్డి, ఇండిపెండెంట్‌గా బరిలోకి దిగిన తీన్మార్ మల్లన్న, టిజెఎస్ అధ్యక్షులు ప్రొఫెసర్ కోదండరామ్ మధ్య హోరాహోరీ పోటీ జరిగింది. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా ఆలస్యంగా రాములునాయక్‌ను బరిలోకి దించినా పోటీని వ్యగలిగారు. బీజేపీ అభ్యర్థి ప్రేమేందర్‌రెడ్డి పోటీలో నిలవలేకపోయారు.

వరంగల్, నల్గొండ, ఖమ్మం పట్టభద్రుల నియోజకవర్గానికి ఎన్నికల షెడ్యూల్‌ను ఎన్నికల సంఘం విడుదల చేసింది. ఈ నియోజకవర్గం నుండి ఎమ్మెల్సీగా ఎన్నికైన బీఆర్ఎస్ అభ్యర్థి పల్లారాజేశ్వర్‌రెడ్డి జనగామ ఎమ్మెల్యే గా గెలవడంతో ఎమ్మెల్సీ పదవికి ఆయన రాజీనామా చేశా రు. దీంతో ఈ నియోజకవర్గంలో 2024 జూన్ 8వ తేదీలో పు ఎన్నికను నిర్వహించాల్సి వుంది. ఈ నేపథ్యంలో ఎన్నికలసంఘం గురువారం ఎన్నికల షెడ్యూల్‌ను విడుదల చేసింది. మే 2న ఎన్నికల నోటి ఫికేషన్‌ను విడుదల చేయనున్నారు. నామినే షన్ల స్వీకరణకు మే 9వ తేదీ తుది గడువుగా పేర్కొన్నారు. 10వ తేదీన నామినేషన్ల పరిశీలన, నామినేషన్ల ఉప సంహరణకు మే 13వ తేదీ తుది గడువు. మే 27న పోలింగ్ నిర్వహించనున్నారు. ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ జరుగనుంది. జూన్ 5వ తేదీన ఓట్ల లెక్కింపు నిర్వహించి ఫలితాలు ప్రకటించనున్నారు.

'పల్లా' రాజీనామాతో ఎన్నిక

గతంలో 2021 మార్చి 14న జరిగిన పట్టభద్రుల నియోజకవర్గ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిఆర్ఎస్ అభ్యర్థిగా పోటీ చేసిన పల్లా రాజేశ్వర్‌రెడ్డి విజయం సాధించారు. ఆ ఎన్నికలో ఇండిపెండెంట్ అభ్యర్థి తీన్మార్ మల్లన్న, 'పల్లా'కు గట్టిపోటీనిచ్చారు. ఈ ఎన్నికలో తెలంగాణ జన సమితి అధ్యక్షులు ప్రొఫెసర్ కోదండరామ్ సైతం పోటీ చేశారు. దీంతో అతి కష్టం మీద 'పల్లా' గెలిచారు. గత రెండు ఎన్నికల్లో తీన్మార్ మల్లన్న ఇక్కడి నుండి పోటీ చేయడం, అందరికీ పరిచయస్తుడు కావడంతో ఓటర్లు పెద్ద సంఖ్యలో మల్లన్నను సైతం ఆదరించారు. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్‌రెడ్డి జనగామనియోజకవర్గం నుండి బీఆర్ఎస్ అభ్యర్థిగా పోటీ చేసి గెలిచారు.

దీంతో ఎమ్మెల్సీ పదవికి ఆయన రాజీనామా చేశారు. ఈ క్రమంలో ఈ ఎన్నిక అనివార్యమైంది.

కాంగ్రెస్ అభ్యర్థిగా తీన్మార్ మల్లన్న

నల్గొండ జిల్లాకు చెందిన జర్నలిస్టు తీన్మార్ మల్లన్నను కాంగ్రెస్ పార్టీ వరంగల్, నల్గొండ, ఖమ్మం పట్టభద్రుల నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థిగా ప్రకటించింది. గతంలో ఈ నియోజకవర్గం నుండి రెండుసార్లు పోటీ చేసి ప్రధాన రాజకీయ పార్టీల అభ్యర్థులకు చుక్కలు చూపించిన తీన్మార్ మల్లన్న మూడోసారి కాంగ్రెస్ అభ్యర్థిగా బరిలోకి దిగనున్నారు. తీన్మార్ మల్లన్న పేరును కాంగ్రెస్ పార్టీ అధికారికంగా ప్రకటించిన అనంతరం తీన్మార్ మల్లన్న సీఎం రేవంత్‌రెడ్డిని కలిసి తన అభ్యర్థిత్వాన్ని ఖరారు చేసినందుకు మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఇటీవలి అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల విజయానికి తీన్మార్ మల్లన్న ప్రచారం చేశారు. టిఆర్ఎస్ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టడంలో ధైర్యంగా ముందుకు సాగారు. ఈ క్రమంలో తీన్మార్ మల్లన్నకు ప్రత్యేక గుర్తింపు వచ్చింది.

ఈ నేపథ్యంలోనే కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా తీన్మార్ మల్లన్నను రంగంలోకి దించింది.

అభ్యర్థుల అన్వేషణలో బిఆర్ఎస్, బిజెపి

గతంలో పట్టభద్రుల నియోజకవర్గంలో జరిగిన ఎన్నికల్లో బిఆర్ఎస్ ఈ స్థానాన్ని గెలుచుకోగా, ఇప్పుడు ప్రతిపక్షంలో వుండి ఈ నియోజకవర్గాన్ని నిలపెట్టుకోవడానికి బిఆర్ఎస్ గట్టి అభ్యర్థి కోసం అన్వేషిస్తుంది. ఉద్యమకారులకు ఛాన్స్ ఇస్తారా ? లేక ఆర్థిక బలమున్న నేతలకు అవకాశం ఇస్తారా ? అనేది చూడాల్సి వుంది. బిజెపి నుండి గత ఎన్నికల్లో గుజ్జుల ప్రేమేందర్‌రెడ్డి పోటీ చేసి ఓడిపోయారు.

ఈసారి 'గుజ్జులకే అవకాశం ఇస్తారా ? లేదా మరో నేతకు అవకాశం ఇస్తారా ? అన్నది తేలాల్సి వుంది.

మతోన్మాద బీజేపీని చిత్తుగా ఓడించండి

- సీఐటీయూ రాష్ట్ర కోశాధికారి రాములు



నవతెలంగాణ-కాశిబుగ్గ

కార్మిక వ్యతిరేకి, మతోన్మాద బిజెపిని చిత్తుగా ఓడించాలని సీఐటీయూ రాష్ట్ర కోశాధికారి వంగూరు రాములు పిలుపునిచ్చారు. సీఐటీయూ వరంగల్ జిల్లా కమిటీ సమావేశం గురువారం ఉర్సుగుట్ట వద్ద ఆర్ఎస్ భవన్‌లో సీఐటీయూ జిల్లా కార్యదర్శి ముక్కెర రామస్వామి ఆధ్వర్యంలో మాలోతు సాగర్ అధ్యక్షతన నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సీఐటీయూ రాష్ట్ర కోశాధికారి వంగూరు రాములు, సీఐటీయూ రాష్ట్రనాయకురాలు కాసు మాధవిలు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వామపక్ష లౌకిక శక్తులను బలపరిచి ఇండియా కూటమి అభ్యర్థులను గెలిపించాలని పిలుపునిచ్చారు. కార్మికులకు కనీస వేతనం రూ. 26వేలు చెల్లించాలని కేంద్రంలోని బిజెపి ప్రభుత్వానికి ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా పట్టించుకోలేదన్నారు. ఫ్లోర్ లెవెల్ మినిమమ్ వేజ్ రోజుకి రూ.178గా బిజెపి నిర్ణయించడం దారుణమన్నారు. కార్పొరేట్ శక్తుల ప్రయోజనాల కోసం 29 కార్మిక చట్టాలను సవరించి నాలుగు లేబర్ కోడ్‌లుగా తెచ్చి కార్మికులు సంఘాలు పెట్టుకునే హక్కును, సమ్మెచేసే హక్కును, 8గంటల పనిని 12 గంటలకు మార్చారన్నారు. కోట్లాదిమంది అసంఘటిత కార్మికులకు వర్తించే ఈపిఎఫ్ పెన్షన్ నెలకు రూ.10వేలు పెంచాలన్న బీజేపీ అంగీకరించలేదన్నారు. ప్రభుత్వ ఉద్యోగులకు కొత్త పెన్షన్ విధానాన్ని రద్దుచేసి పాతపెన్షన్ పునరుద్ధరించడానికి అంగీకరించడం లేదన్నారు. స్కీం వర్కర్లను కార్మికులు గా గుర్తించడం లేదని, 2022 విద్యుత్ సవరణ చట్టాన్ని తెచ్చి ప్రభుత్వం తన బాధ్యత నుండి తప్పుకొని కార్పొరేట్ విద్యుత్ కంపెనీలకు వేలకోట్ల లాభాలు కట్టబెట్టేందుకు తెగ బడిందన్నారు. ప్రభుత్వరంగసంస్థల ప్రైవేటీకరణకు బాటలు వేసిందని. గడచిన పదేళ్లలో ఒక లక్ష 30 వేల మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారన్నారు.

2017లో మోడీ పార్లమెంటు సాక్షిగా కనీసం మద్దతు ధర హామీ ఇచ్చి అమలు చేయలేదన్నారు. ప్రతి ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తానన్న హామీ అమలు చేయలేదన్నారు. ఇప్పటికీ 30 లక్షల ఉద్యోగాలు ఖాళీగా ఉన్న భర్తీ చేయలేదన్నారు నిత్యవసర ధరలు నిరుద్యోగం విపరీతంగా పెరిగిందన్నారు. నల్లధనాన్ని వెనక్కి తెచ్చి పేదల బ్యాంకు ఖాతాల్లో రూ.15 లక్షలు డిపాజిట్ చేస్తామని చెప్పి మర్చి పోయారన్నారు. హిందూ ముస్లింల మధ్య మత ఘర్షణలు సృష్టించి రాజకీయ లబ్ధి పొందేందుకు బీజేపీ ప్రయత్నిస్తుందన్నారు. బీజేపీ ప్రజా కార్మిక వ్యతిరేక విధానాలను ప్రశ్నిస్తున్న ప్రతిపక్ష పార్టీలను ప్రజాసంఘాలపై క్రూరమైన చట్టాలను ప్రయోగించి అనిచివిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈడీ సిబిఐ, ఈసీ, ఐటి ఇలాంటి చట్టబద్ధ సంస్థలను తన రాజకీయ ప్రత్యర్థులను దెబ్బతీసేందుకు ఉపయోగిస్తున్నారని అలాంటి బీజేపీ పార్టీని చిత్తుగా ఓడించి వామపక్ష లౌకిక శక్తులను గెలిపించాలని పిలుపునిచ్చారు. అనంతరం సీఐటీయూ జిల్లా కార్యదర్శి పుట్ట ఆంజనేయులు మాట్లాడుతూ బీజేపీకి ఓట్లు పెరిగినా సీట్లు పెరిగినా ప్రమాదమేనన్నారు. అనంతరం కార్మిక వ్యతిరేక మతోన్మాత బిజెపి బుక్ లెట్ ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో సిఐటియు నాయకులు ఇనుముల శ్రీనివాస్ అక్కెనపల్లి యాదగిరి తుమ్మల సాంబయ్య గున్నల ప్రభాకర్ పాల్గొన్నారు.

మాధన్నపేట చెరువులో కనీసస్థాయికి పడిపోయిన నీటిమట్టం

- నీటి కోసం రైతుల ఎదురు చూపు
- వెయ్యి ఎకరాలకు పొంచి ఉన్న ప్రమాదం..!
- ఎమ్మెల్యే ఆదేశాలతో మోటర్‌లతో ఎత్తిపోసే చర్యలు







నవతెలంగాణ-నర్సంపేట

మాధన్నపేట పెద్ద చెరువులో నీటి మట్టం కనీస స్థాయికి పడిపోయింది. డిసెంబర్ నాటికి చెరువులో నిండుకున్న నీటిని చూసి రైతులు ఎంతో ఆశతో సాగు చేసిన యాసంగి పంట నేడు నీటి కోసం పరితపించిపోతుంది. కంకిగొలుసుతో ఉన్న వరి పంటకు మరో 10రోజుల పాటు నీరందితేనే దిగుబడి చేతికొస్తుందని రైతులు ఆందోళనతో ఎదురు చూస్తున్నారు. 17.5 అడుగుల సామర్థ్యం కలిగిన చెరువులో డిసెంబర్ నాటికి 13 అడుగుల నీరు నిల్వగా ఉండడంతో సాగునీటి ఇంజనీర్లు 850 ఎకరాల ఆయకట్టులో సాగుకై తైంబది నిర్ణయించారు. కొద్ది రోజులుగా ఎండల తీవ్రతతో చెరువు నీటి మట్టం మూడు అడుగులకు పడిపోయింది. అధికారిక 850 ఎకరాలకు తోడు మరో 150 ఎకరాల అనాధికారికంగా సాగుచేసిన పంటకు నీరందడం ప్రశ్నార్థకంగా మారింది. ప్రత్యేకించి పెద్దకాల్వ కింద నెక్కొండ రోడ్డు నుంచి పుట్టలపంపు వరకు సాగు చేసిన 630 ఎకరాల పైగా వరి పంటకు నీరందడం కష్టతరంగా మారింది. నిన్నటి దాకా దేవాదుల ఎత్తిపోతల ద్వారా రంగయ్య చెరువు నుంచి మాధన్నపేట చెరువులోకి నీరు చేరుకొంటుందని ఆశించిన రైతులకు నిరాశే ఎదురైంది. మూడ్రోజులకు మించి పంపులు నడవకపోవడంతో చెరువులోకి నీరు రాకుండా పోయింది. ఇకపంట ఎండిపోతుందని రైతులు ఆందోళన చెందుతున్న తరుణంలో ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి స్పందించారు. ఇంజనీరింగ్ అధికారులతో సమీక్షించి తక్షణమే పంట పొలలాకు నీరందేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఈ మేరకు చెరువులో గురువారం నాలుగు 50 హెచ్‌పీ సామర్థ్యం కలిగిన పంప్‌సెట్‌లను అమర్చారు. తూముకు ముందు మట్టితో కట్టపోయి అందులో నిలిచిన నీటిని మోటర్ల ద్వారా తూములోకి నీరు చేరడానికి ఇంజనీరు అధికారులు యుద్ధ ప్రాతిపదకన చర్యలు ముమ్మరం చేశారు. చెరువులో తగినంత నీరు ఉండి నిరంతరం పంప్‌సెట్‌లు నడిచినట్లయితే ఆయకట్టుకు నీరందే అవకాశం ఉంది.

ఈ దిశలో అధికారులు అప్రమత్తంగా ఉంటూ తగు చర్యలు చేపట్టాలని రైతులు కోరుతున్నారు.

ప్రజాస్వామ్య పరిరక్షణకు ఓటే ఆయుధం : జిల్లా స్వీప్ నోడల్ అధికారి

నవతెలంగాణ-వరంగల్



ప్రజాస్వామ్య పరిరక్షణ కు ఓటే ఆయుధం అని వరంగల్ జిల్లా స్వీప్ అధికారి భాగ్యలక్ష్మి అన్నారు. లోక్ సభ ఎన్నికల నేపథ్యంలో వరంగల్ లోక్ సభ నియోజక వర్గ పరిధి వరంగల్ (తూర్పు) నియోజక వర్గానికి సంబంధించి స్వీప్-2024 అవ గాహన కార్యక్రమం లో భాగంగా గురువారం బల్ది యా ప్రధాన కార్యాలయ ఆవరణలో మెప్మా ఆధ్వర్యంలో లీడ్ బ్యాంకు వారి సహకారంతో ముగ్గుల పోటీలను ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశానికి ముఖ్య అతిథిగా స్వీప్ నోడల్ అధికారి తో కలిసి అదనపు కమిషనర్ అనుసుర్ రషీద్‌తో ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. అనంతరం వరంగల్ జిల్లా నోడల్ అధికారి మాట్లాడుతూ వరంగల్ జిల్లా పరిధిలో ఓటింగ్ శాతాన్ని పెంచడానికి వినూ త్నంగా కార్యక్రమాలను చేపట్టడం జరుగుతుందని, ముగ్గుల ద్వారా ఓటర్లలో చైతన్యం తేవడానికి మెప్మా ఆధ్వర్యంలో లీడ్ బ్యాంక్ వారి సహకారం తో పోటీలను ఏర్పాటు చేయడం జరిగిందని, కార్యక్రమం ముఖ్యఉద్దేశం ప్రజలకు ఓటింగ్ ప్రాధా న్యాన్ని తెలియజేయడంగా పేర్కొన్నారు. ప్రజలు పెద్ద ఎత్తున పోలింగ్‌లో పాల్గొని ఓటింగ్ శాతాన్ని పెంచడం, ప్రజాస్వామ్యం అనునది ఓటు హక్కు ద్వారా మాత్రమే సాధ్యమని, ఓటు హక్కు మన ప్రాథమిక బాధ్యత, విధి అని రానున్న ఎన్నికల్లో సమర్థవంతమైన నాయకుడిని ఎన్నుకోవాలి అంటే ఓటు వేయడం అత్యంత ముఖ్యమని పేర్కొన్నారు. ప్రజల చేత ప్రజల కొరకు ఎన్నుకోబడే ప్రభుత్వాన్ని ప్రజాస్వామ్యం అంటారని, గత ఎన్నికల్లో 62.7 శాతం మాత్రమే పోలింగ్ నమోదుకావడం జరిగిందని, 37.3శాతం పోలింగ్ కు దూరంగా ఉన్నారని, 100శాతం పోలింగ్ జరిగినప్పుడే అది నిజమైన ప్రజా స్వామ్యంగా పేర్కొనడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో పోలింగ్ మెటీ రియల్ నోడల్ అధికారి విజయలక్ష్మి, పిడ బ్ల్యూడి చీఫ్ నోడల్ అధికారి సత్య లక్ష్మి, సిడిపిఓ విశ్వజ, యూనియన్ బ్యాంక్ రీజనల్ మేనేజర్ సత్యం లీడ్ బ్యాంకు మేనేజర్ రాజు, నియోజక వర్గ నోడల్ అధికారి రాజేష్‌కుమార్, టిఎంసి రమేష్, ఐసిడిఎస్ సూపర్వైజర్ వెంకట రమణి తదితరులు పాల్గొన్నారు.

సర్వే నెంబర్ 702లో ప్రభుత్వ భూమిని కాపాడాలి



నవతెలంగాణ-నర్సంపేట

సర్వే నెంబర్ 702లోని అసైన్డ్ భూమిని కాపాడాలని సీపీఐ(ఎం) పట్టణ కార్యదర్శి హన్మకొండ శ్రీధర్ డిమాండ్ చేశారు. గురువారం పట్టణంలోని నెక్కొండ రోడ్డులోని నెం.702లో కొందరు ఆక్రమించి కట్టడాలు చేస్తున్న అసైన్డ్ ప్రభుత్వస్థలాన్ని సీపీఐ(ఎం) బృందం సందర్శించింది. ఈ సందర్భంగా శ్రీధర్ మాట్లాడుతూ మున్సిపాలిటీ, రెవెన్యూ అధికారులు పేదోడికో న్యాయం, ఉన్నోడికో న్యాయంగా వ్యవహరిస్తున్నారన్నారు. సర్వేనెంబర్‌లో పేదోడు కొనుగోలు చేసుకొని ఇండ్లు నిర్మించుకుంటుండగా అనుమతులు లేవని కూల్చిన అధికారులకు 702లో ఓ ఉన్నత వ్యక్తి రాత్రికిరాత్రి రేకుల షెడ్డు వేస్తుంటే ఫిర్యాదు చేసినా పట్టించుకోకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. ఆర్థికంగా బలమైన వ్యక్తి అయినందున అతని నుంచి ముడుపులు వస్తాయనే ఉద్దేశంలో కాలయాపన చేస్తున్నారని ఆరోపించారు. పట్టణంలో ఇండ్లు లేని నిరుపేదలు ఇండ్లస్థలాలు కావాలని ఎన్నో దఫాలుగా విన్నపాలు చేసినా అధికారులు పట్టించుకోవలేదన్నారు. ప్రభుత్వ భూమిలో పేదలుగుడిసెలు వేసుకొని ఉంటే దాడులు చేసి కేసులు పెట్టిన అధికారులు ఎక్కడిక్కడా కబ్జా చేసి అక్రమ నిర్మాణాలు చేసినా చర్యలు తీసుకోవడంలో అంతర్యమేమిట ని ప్రశ్నించారు. వెంటనే స్పందించి అక్ర కట్టడాలను నిలిపివేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) పట్టణ కమిటీ సభ్యులు కందికొండ రాజు, నాయకులు మొలుగూరి రాజు, దాసరి నరేష్, మద్దెల నాగరాజు, వీరన్న, వేములపల్లి సుధాకర్, పులి చేరు చందు, జార్జ్ విక్టర్, నర్సింహారావు తదితరులు పాల్గొన్నారు.

'మోడల్ స్కూల్' విద్యార్థికి రాష్ట్రస్థాయి 5వ ర్యాంకు

నవతెలంగాణ-పర్వతగిరి



బుధవారం ప్రకటించిన ఇంటర్ మీడియట్ ఫలితాల్లో మండల కేంద్రంలోని పర్వతగిరి మోడల్ స్కూల్ విజయ కేతనం ఎగురవేసింది. ఇంటర్ మొదటి సంవత్సరం ఫలితాల్లో మండలంలోని రోళ్ళ కల్ కు చెందిన విద్యార్థి బైరి వెంకట రామకష్ణ ఎంపీసీ విభాగంలో 470 మార్కులకుగాను 465 మార్కులు సాధించి స్టేట్ 5 వ ర్యాంకు సాధించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ పెన్నా శ్రీదేవి తెలిపారు. మొదటి సంవత్సరం ఫలితాల్లో 54శాతం ఉత్తీర్ణత సాధించగా ద్వితీయ సంవత్సరం ఫలితాల్లో 80శాతం ఉత్తీర్ణత సాధించినట్లు తెలిపారు.

ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్, వైస్ ప్రిన్సిపాల్ వివి.గణేష్ తోపాటు కళాశాల అధ్యాపకులు రామకృష్ణను, ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను అభినందించారు.

జేఈఈ మెయిన్స్-2024 ఫలితాల్లో ఎస్సార్ ప్రభంజనం







నవతెలంగాణ-హన్మకొండ

దేశంలోకెల్లా అత్యంత ప్రతిష్టాత్మకమైన జేఈఈ మెయిన్ - 2024లో ప్రవేశానికి జరిగిన ప్రవేశ పరీక్షలో గురువారం వెలువడిన ఫలితాల్లో ఎస్సార్ ద్యాసంస్థలకు చెందిన విద్యార్థులు అద్భుతమైన విజయాలను సాధించి జాతీయ స్థాయిలో ఎస్సార్ విజయ పథాన్ని మరోసారి ఎగురవేసారని ఎస్సార్ విద్యా సంస్థల చైర్మన్ ఎ.వరదారెడ్డి తెలిపారు. జెఈఈ 2024 ప్రవేశ పరీక్షలో ఎస్సార్ విద్యాసంస్థలకు దొంతుల మనీష్ రిజిస్ట్రేషన్ నెంబర్ 2403104 69723) ఓపెన్ కేటగిరిలో 126వ ర్యాంకు, జి.నవీన్ రిజిస్ట్రేషన్ నెంబర్ 2403103 45924) రిజర్వేషన్ కేటగిరిలో 5వ ర్యాంకు, ఎ.నందిని (రిజిస్ట్రేషన్ నెంబర్ 240310111980) రిజర్వేషన్ కేటగిరిలో 12వ ర్యాంకు, వై.సాత్విక్‌రెడ్డి రిజిస్ట్రేషన్ నెంబర్ 2403 10688822) రిజర్వేషన్ కేటగిరిలో 42వ ర్యాంక్, జి.కాలు రిజిస్ట్రేషన్ నెంబర్ (240310398144) రిజర్వేషన్ కేటగిరిలో 55వ ర్యాంకు సాధించి ఎస్సార్ కీర్తిప్రతిష్టను జాతీయ స్థాయిలో నిలబెట్టారు. మే 26న జరిగే జేఈఈ అడ్వాన్స్- 2024కు ఇప్పటివరకు 3256 పైగా ప్రవేశానికి విద్యార్థులు అర్హత సాధించి రాష్ట్రంలో ఎస్సార్ విజయపథాన్ని ఎగురవేసారు. వీరితో పాటు ఓపెన్, అన్ని కేటగిరిలు కలిపి జాతీయస్థాయిలో ఎన్నో ర్యాంకులు సాధించారని ఆనందం వ్యక్తం చేశారు. విద్యార్థులు సాధించిన ఈ విజయాలకు సంతోషాన్ని తెలియజేస్తూ ఎస్సార్ విద్యాసంస్థల చైర్మన్ వరదారెడ్డి, డైరెక్టర్లు మధుకర్‌రెడ్డి,సంతోష్‌రెడ్డిలు అభినందించారు. భవిష్యత్‌లో మరింత అత్యుత్తమైన మార్కులు సాధించేలా తీర్చిది ద్దుతామని ఆశాభావంవ్యక్తం చేశారు. ప్రతీయేటా రాష్ట్ర, జాతీయ స్థాయి పోటీపరీక్షల్లో అత్యుత్తమ ర్యాంకులు సాధించిన విద్యార్థులు మిగతా విద్యార్థులందరికి స్ఫూర్తిదాయకంకావాలని ఆకాంక్షించారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
2
హనుమకొండ
శుక్రవారం | ఏప్రిల్ 26, 2024 | www.navatelangana.com

విద్వాన్ జూనియర్ కళాశాల విద్యార్థుల ప్రభంజనం




నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

తెలంగాణ ఇంటర్ బోర్డ్ ప్రకటించిన ఇంటర్మీడియట్ మొదటి రెండవ సంవత్సరం ఫలితాలలో విద్వాన్ జూనియర్ కళాశాలఅద్భుతమైనటువంటి ఫలితాలు సాధించి రాష్ట్రస్థాయిలోనే అత్యుత్తమర్యాంకులను సాధించడం జరిగింది. అత్యుత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థినివిద్యార్థులకు విద్వాన్ కళాశాల యాజమాన్యం బందువెంకట్, యాట మైపాల్‌రెడ్డి,ముప్పిడి జగదీష్‌లు మాట్లాడుతూ మా విద్వాన్ కళాశాల విద్యార్థులు ఎంతో క్రమశిక్షణతో ఓర్పు ఫలితాల కోసం అహర్నిశలు శ్రమించిన విద్వాన్ కళాశాల అధ్యాపక బృందానికి మనస్ఫూర్తిగా అభినందనలు తెలిపారు. అంతేకాకుండా విద్యార్థుల తల్లిదండ్రులు, శ్రేయోభిలాషులకు పరోక్షంగా ఈ విజయానికి సహకరించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. బైపీసీ విభాగంలో స్టేట్ 2 ర్యాంక్ 440 మార్కులకు గాను 437 సాధించిన కంచు దివ్యను రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రివర్యులు సీతక్క అభినందించారు. ఎంపీసీ ప్రథమ సంవత్సరంలో డి.సిరి గీతాంజలి, 470గాను 466 మార్కులు సాధించారు.బైపిసి గ్రూపు కే.దివ్య 440, మార్కులకు 437 మార్కులు సాధించారు. సీఈసిలో కే.మేఘశ్రీ 500,గాను 482 సాధించారు. ద్వితీయ సంవత్సరంలో ఎంపీసీలో ఉత్తీర్ణైనవారు బి.అక్షిత 990/1000, బైపీసీలో జి.సునీల్ 986/1000 మార్కులు సాధించారు. సిఈసి ఎస్.అక్షర 975/1000 మార్కులు ఉత్తీర్ణత సాధించారు. మా విద్వాన్ కళాశాల విజయానికి సహకరించిన విద్యార్థులకు, తల్లిదండ్రులకు పేరుపేరునా ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

గౌతమ్ జూనియర్ కళాశాల విద్యార్థుల ప్రభంజనం



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

తెలంగాణ ఇంటర్మీడియట్ బోర్డు ప్రకటించిన ఇంటర్ మీడియట్ ఫలితాలలో గౌతమ్ జూనియర్ కళాశాల విద్యార్థులు కార్పొరేట్ కళశాలకు ధీటుగా సాధారణ విద్యార్థులలో అసాధారణ ఫలితాలను సాధించడము జరిగిందని కళాశాల డైరెక్టర్ ఆంబీర శ్రీకాంత్ అన్నారు.బైపీసీలో ప్రథమ సంవత్సరంలో నాగపూరి హాసిని 440 మార్కులకు గాను 438 మార్కులతో రాష్ట్ర స్థాయిలో ప్రథమ ర్యాంకు, ఎంపీసీ ప్రథమ సంవత్సరం విభాగంలో470 మార్కులకు 466 మార్కులు సాధించి వేముల మల్లిక రాష్ట్రస్థాయిలో తతీయ ర్యాంక్ సాధించారని తెలిపారు. బైపీసీ ద్వితీయ సంవత్సరంలో 1000 మార్కులకుగాను 987 మార్కులు అభినయ సాధించారని తెలిపారు. ర్యాంకులు సాధించిన విద్యార్థులను కళాశాల యాజమాన్యం ఘనంగా సన్మానించింది. ఈ కార్యక్రమంలో కళాశాల యాజమాన్యం సంద రాజు, సంతోష్, మంతెన బిక్షపతి, గొట్టె లక్ష్మణ్, బండి పరుశరామ్, మల్ల ధనుంజయ్ తదితరులు పాల్గొన్నారు.

సిటీ మహిళా డిగ్రీ కళాశాలలో మెగా జాబ్ మేళా




నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

హన్మకొండ కిషనపురలోని సిటీ మహిళా డిగ్రీ కళాశాలలో గురువారం 20 మల్టీ నేషనల్ కంపెనీలతో మెగా జాబ్ మేళా నిర్వహించినట్లుగా కళాశాల డైరెక్టర్లు చిట్టేటి రాజేందర్ రెడ్డి, పులి శ్రీనివాస్ గౌడ్, వీరమల్ల మాధవ రెడ్డి, సిరంగి శ్రీనివాస్ లు తెలిపారు. ఈ జాబ్ మేళాలో ప్రముఖ కంపెనీలు జెన్పాక్ట్, ఐసిఐసిఐ, ముత్తూట్ గ్రూప్, టెలి పర్ఫామెన్స్, తేడ్జ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ ప్రైవేట్ లిమిటెడ్, కాలిబర్ సర్వీసెస్, బ్యాంక్ జోన్, కార్పోన్ బిపిఓ, అజాస్ సాఫ్ట్వేర్ సొల్యూషన్స్, సొరియా బిజినెస్ సొల్యూషన్స్, నైపుణ్య టాక్స్ అండ్ అకౌంట్ సొల్యూషన్స్,జస్ట్ డయల్, పేటీఎం కంపెనీల హెచ్‌ఆర్ లు 500లకు పైగా విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు అని తెలిపారు. ఈకార్యక్రమంలో మొత్తం 315 మంది విద్యార్థులు ఉద్యోగాలు సాధించారని కళాశాల ప్రిన్సిపాల్ చైతన్య ఏసీఓ నరేష్, ఏఓ యుగేందర్ లు తెలిపారు. జాయిన్ హాస్ప్ స్టూడెంట్-లీవ్ఆస్ఆన్ఎంప్లాయ్ మోటో కళాశాల స్థాపించినప్పటి నుండి విద్యార్థులకు అకాడమిక్ తో పాటు ఉద్యోగ కల్పనే లక్ష్యంగా టాస్క్‌తో అనుబంధం ఏర్పరచుకొని విద్యార్థినులకు కమ్యూనికేషన్ స్కిల్స్, ఎంప్లాయిమెంట్ స్కిల్స్, ఇంటర్వ్యూ స్కిల్స్, పర్సనాలిటి డెవలప్మెంట్ తరగతులు నిర్వహించడం వల్ల విద్యార్థినులు ఉద్యోగాలు సాధించడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా ఉద్యోగాలు సాధించిన విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు స్వామి, విజయ్, వెంకట్, శ్రీకాంత్, సరళ, అనూష, కుమారస్వామి, శ్రీనివాస్, సుమతి, రాధిక, సావిణ్య స్పందన, అనూష తదితరులు పాల్గొన్నారు.

మలేరియా నియంత్రణ చర్యలు చేపట్టాలి

- డీఎంహెచ్‌ఓ డాక్టర్ వెంకటరమణ



నవతెలంగాణ-వరంగల్

ప్రపంచ మలేరియా దినోత్సవాన్ని పురస్కరించు కుని వరంగల్ జిల్లా వైద్యఆరోగ్యశాఖ కార్యాల యంలో డీఎంహెచ్ఓ డాక్టర్ కాజీపేట వెంకటరమణ అధ్యక్షతన కీటక జనిత వ్యాధులపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా డీఎంహెచ్ఓ మాట్లాడుతూ జిల్లాలో మలేరియా నియంత్రణ చర్యలు చేపట్టాలని రాను న్న వర్షాకాలన్ని దృష్టిలో ఉంచుకొని ఇప్పటి నుండే వ్యాధి ప్రభావిత ప్రాంతాలలో వ్యక్తిగతంగా కుటుంబపరంగా ప్రజలు తీసుకోవలసిన మలేరియా జాగ్రత్తల పైన సమాజపరంగా గ్రామాలు మలేరి యా నియంత్రణ పైన తీసుకోవలసిన జాగ్రత్తలపైన ప్రభుత్వపరంగా ఇంటింటి సర్వే చేపట్టాలని తెలిపారు. మలేరియా నిర్మూలనలో భాగంగా జిల్లాలోని 9 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలోని 20 గ్రామాలలో ముందస్తు జ్వర పీడిత సర్వే చేపట్టడం జరుగుతుందన్నారు. గామాల్లో, పట్టణ పరిధిలో ప్రతి మంగళ, శుక్రవారం డ్రైడే పాటించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు డాక్టర్ కిరణ్, డాక్టర్ యశస్విని, ఇంచార్జ్ అసిస్టెంట్ మలేరియా అధికారి మాడిశెట్టి శ్రీనివాస్, విజయేంద్ర కుమార్, పాలకుర్తి సదానందం, మధుకర్, రాజశేఖర్, చక్రపాణి, కుమారస్వామి, పట్టణ ఆరోగ్య కేంద్రం సిబ్బంది, ఆశా కార్యకర్తలు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరిన మేయర్ గుండు సుధారాణి, శ్రీరాములు



నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

బీఆర్ఎస్‌కు చెందిన గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ గుండు సుధారాణి, మాజీ ఆప్కో చైర్మన్ మండల శ్రీరాములు కాంగ్రెస్ పార్టీలో చేరారు. టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి వీరికి కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన నాటి నుండే పెద్ద ఎత్తున బీఆర్ఎస్ కార్పొరేటర్లు కాంగ్రెస్‌లో చేరడంతో మేయర్ సైతం కాంగ్రెస్‌లో చేరే ప్రయత్నం చేసినా, తీవ్ర జాప్యం జరిగింది. ఎట్టకేలకు గురువారం గాంధీభవన్‌లో జగ్గారెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. జనగామ నియోజకవర్గానికి చెందిన బీఆర్ఎస్ సీనియర్ నేత, ఆప్కో మాజీ చైర్మన్ మండల శ్రీరాములు కూడా జగ్గారెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. పార్లమెంటు ఎన్నికల ముందు వీరిద్దరూ సీనియర్‌నేతలు కాంగ్రెస్‌లో చేరడం రాజకీయంగా సర్వత్రాచర్చనీయాంశంగా మారింది.

ఉమ్మడి వరంగల్ జిల్లాలో రాజకీయ సమీకరణలు శరవేగంగా మారుతున్నాయి. తాజాగా బీఆర్ఎస్‌కు చెందిన గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ గుండు సుధారాణి, జనగామ నియోజకవర్గానికి చెందిన సీనియర్ బీఆర్ఎస్ నేత, ఆప్కో మాజీ చైర్మన్ మండల శ్రీరాములు గురువారం గాంధీభవన్‌లో టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. పార్లమెంటు ఎన్నికల నేపథ్యంలో ఈ చేరికలు బిఆర్ఎస్‌కు గట్టి దెబ్బగా రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక బీఆర్ఎస్ కార్పొరేటర్లు పెద్దసంఖ్యలో ఎమ్మెల్యేలతో సంప్రదింపులు జరిపి కాంగ్రెస్ పార్టీలో చేరిన విషయం విదితమే. ఈ క్రమంలోనే మేయర్ సుధారాణి కాంగ్రెస్‌లో చేరడానికి తీవ్రంగా ప్రయత్నించింది. రాజకీయంగా పలు కారణాలతో సుధారాణి కాంగ్రెస్‌లో చేరడంలో తీవ్ర జాప్యం జరిగింది. వీరిద్దరే కాకుండా జగ్గారెడ్డి సమక్షంలో మాజీ మంత్రి, బిఆర్ఎస్ నేత ఎర్రబెల్లి దయాకర్‌రావు అనుచరుడు మేడారపు సుధాకర్ తన అనుచరులతో కాంగ్రెస్‌లో చేరారు.

'తూర్పు' కాంగ్రెస్‌లో కలకలం..

మేయర్ గుండు సుధారాణి కాంగ్రెస్‌లో చేరడంతో వరంగల్ తూర్పు నియోజకవర్గంలో కలకలం బయలుదేరింది. ఈ నియోజకవర్గ ఎమ్మెల్యే, రాష్ట్ర దేవాదాయ, అటవీ శాఖ మంత్రి కొండా సురేఖ ఆమోదంతోనే మేయర్ కాంగ్రెస్‌లో చేరిందా ? లేక నేరుగా పార్టీ నాయకత్వమే మేయర్ గుండు సుధారాణిని చేర్చుకుందా ? అన్న చర్చ సర్వత్రా జరుగుతుంది. మేయర్ పట్ల మంత్రి సురేఖ విముఖతతో వున్నట్లు కాంగ్రెస్ వర్గాల్లో ప్రచారం జరుగుతుంది. నియోజకవర్గంలో పద్మశాలీ సామాజిక వర్గం అధికంగా వుండడంతో పార్లమెంటు ఎన్నికల నేపథ్యంలో అన్ని సామాజిక సమీకరణలను దృష్టిలో వుంచుకునే టిపిసిసి నాయకత్వం పద్మశాలీ సామాజిక వర్గానికి చెందిన మేయర్ గుండు సుధారాణి, మండల శ్రీరాములును కాంగ్రెస్‌లో చేర్చుకున్నట్లు కనిపిస్తుంది. వీరిద్దరూ బీఆర్ఎస్‌లో సీనియర్ నేతలు కావడం గమనార్హం. వీరు కాంగ్రెస్‌లో చేరడంతో బీఆర్ఎస్‌కు గట్టి దెబ్బగానే భావిస్తున్నారు.

కాంగ్రెస్ పార్టీలో గతంలో టిడిపిలో పనిచేసిన నేతలే కీలక స్థానాల్లో వుండడంతో గుండు సుధారాణి వారితో వున్న సంబంధాలతో కాంగ్రెస్‌లో చేరడానికి తీవ్రంగా ప్రయత్నించినా, ఇప్పటి వరకు మంత్రి అభ్యంతరం వల్లనే చేరికలో ఆలస్యమైనట్లు పార్టీ వర్గాల్లో చర్చ సాగుతుంది. తాజా చేరికపై పలు సందేహాలు సైతం వ్యక్తమవుతున్నాయి.

సామాజిక తరగతులను ఆకట్టుకునే ప్రణాళిక

పార్లమెంటు ఎన్నికల్లో భారీ మెజార్టీతో విజయం సాధించడానికి టిపిసిసి నాయకత్వం పక్కా స్కెచ్‌తో వ్యూహాత్మకంగా పావులు కదుపుతున్నట్లు కనిపిస్తుంది. పలు కారణాలతో ఇప్పటి వరకు కాంగ్రెస్‌లో చేర్చుకొని నేతలను పార్లమెంటు ఎన్నికల నేపథ్యంలో పార్టీలో చేర్చుకుంటుండడం ఆసక్తికరంగా మారింది. ఈ క్రమంలోనే తాజాగా ఈ చేరికలు జరిగినట్లు రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారు.

బీజేపీని ఓడించి దేశాన్ని రక్షించండి : వక్తలు



నవతెలంగాణ-హనుమకొండ

ప్రజలను మతం చుట్టూ తిప్పుతూ ఆర్థికేతర అంశాలపై ప్రజల దృష్టిని మళ్లించి, సాంస్కృతిక రంగంలో బలం పెంచుకొని మూడవ సారి అధికారంలోకి రావాలని చేస్తున్న కుటిల రాజకీయాలను ప్రజలు వ్యతిరేకించాలని పలువురు వక్తలు పిలుపునిచ్చారు. గురువారం హన్మకొండ జిల్లా కేంద్రం హరిత కాకతీయ హెూటల్‌లో రాజ్యాంగ పరిరక్షణ జాక్ కన్వీనర్ వెంగల్ రెడ్డి అధ్యక్షతన ప్రజాస్వామ్య పరిరక్షణ - పౌర సమాజ బాధ్యతలు అనే అంశంపై జరిగిన సదస్సులో భారత్ బచావో జాతీయ ఉపాధ్యక్షులు డాక్టర్ ఎంఎఫ్. గోపీనాథ్, ప్రొఫెసర్ కూరపాటి వెంకటనారాయణ, న్యాయవాది కిరణ్‌కుమార్, ఐఎఫ్‌టియు జాతీయ నాయకులు పి.ప్రసాద్, సామాజిక విశ్లేషకులు సిఎస్ ఆర్ ప్రసాద్, రైతు స్వరాజ్య వేదిక నాయకులు కన్నెగంటి రవి లు సదస్సులో పాల్గొని మాట్లాడారు. ఏటారెండు కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామని చెప్పి గద్దెనెక్కిన బిజెపి నోట్ల రద్దు, ప్రైవేటీకరణతో 12 కోట్ల ఉద్యోగాలను పోగొట్టారని, గత పదేండ్ల బిజెపి పాలన వల్ల ప్రపంచంలో ఎక్కడా లేని విధంగా ఆర్థిక అసమానతలు పెరిగిపోయాయని అన్నారు. ఆధిపత్య కులాల సంపదకు మతాన్ని జోడించి ప్రజలను అన్ని విధాలుగా అణచివేస్తూ పాలన కొనసాగిస్తున్న బిజెపి ఫాసిజాన్ని అర్థం చేసుకొని వ్యతిరేకించాలన్నారు. బహుళజాతి సంస్కృతి, భాషలు కలిగిన భారతదేశంలో ఒకే దేశం, ఒకే సంస్కృతి అని మాట్లాడుతున్న దుర్మార్గ బిజెపి మాటలను ప్రతి ఒక్కరూ వ్యతిరేకించాలని అన్నారు.

ఎన్నో త్యాగాలతో సాధించుకున్న స్వాతంత్ర భారతంలో సమసమాజం స్థాపన కోసం రాసుకున్న రాజ్యాంగాన్ని నిర్మూలించాలని చూసే బిజెపిని ప్రతి ఒక్కరూ వ్యతిరేకించాలని, ప్రస్తుతం దేశంలో కొనసాగుతున్న ప్రజలకు ఊపిరాడని పాలన నుండి ఒక వెసులుబాటు, కొంత ఉపశమనం కోసం ఇండియా కూటమిని గెలిపించాలని పిలుపునిచ్చారు. దేశంలో మెజార్టీ ప్రజలైన బిసిల జీవితాలను బాగుచేసే ప్రణాళికలు ఏమి రచించకుండా, వారికి సకల సామాజిక రంగాల్లో జనాభా దామాషా ప్రకారం వాటా ఇవ్వకుండా, చట్టసభల్లో వాటా ఇవ్వకుండా హిందూ మతం, రాముడి చుట్టూ తిప్పుతూ మోసం చేస్తున్న బిజెపిని ఓడించి ఇండియా కూటమిని గెలిపించాలని అన్నారు.

ప్రజాస్వామ్య పాలన కోరుకునే వారు, ప్రగతిశీలవాదులు శత్రువు ఎవరో మిత్రవు ఎవరో తెలుసుకొని మిత్రులను కలుపుకొని ఐక్య సంఘటనగా ఏర్పడి శత్రువుపై పోరాటం చేయాలని అన్నారు. కాంగ్రెస్ ను ఓడిస్తే బిజెపి వచ్చిందని మళ్ళీ బిజెపిని ఓడిస్తే ఇండియా కూటమి అధికారంలోకి రావడంతోనే ప్రగతిశీల, ప్రజాస్వామిక వాదులు పనిఆగిపోదని అన్నారు. ప్రజల మనసుల్లో చొప్పించబడిన చెడును తొలగించి, సమసమాజ స్థాపన, శాస్త్రీయ సమాజ స్థాపన కోసం, సామాజిక న్యాయం కోసం కృషి చేయాల్సిన అవసరముందన్నారు.

ఈ కార్యక్రమంలో ఖాజీపేట దర్గా పీఠాధిపతి కుస్రు పాషా, న్యాయవాది ముదుసర్, సాయిని నరేందర్, డాక్టర్ మార్క శంకర్ నారాయణ, బి. రమాదేవి, నున్న అప్పారావు, జైసింగ్ రాథోడ్, ఎండి.రాజ్‌మహ్మద్, సోమయ్య, ఓంబ్రహ్మం, శ్రీమన్నారాయణ, శ్రీనివాస్ రెడ్డి, గంగాధర్, దొమ్మాటి ప్రవీణ్, మచ్చ దేవందర్, ఉదయ్‌సింగ్, రాజు, సంగాని మల్లేశ్వర్, కొమ్ము సురేందర్, సందీప్, చాపర్తి కుమార్ గాడ్గే, తిరుపతి,రమేష్, భారతక్కలు పాల్గొన్నారు.

ఇంటర్ పరీక్ష ఫలితాల్లో ఎస్సార్ విద్యార్థుల విజయభేరి








నవతెలంగాణ-హన్మకొండ

ఇంటర్మీడియేట్ బోర్డ్ ప్రకటించిన ఇంటర్ మొదటి, రెండవ సంవత్సర ఫలితాలలో ఎస్సార్ విద్యా సంస్థల విద్యార్థులు విజయభేరి మో గించినట్లు ఎస్సార్ విద్యాసంస్థల చైర్మన్ ఎనగందుల వరద రెడ్డి తెలిపారు. గురువారం హనుమకొండ బాలసముద్రంలోని కళాశాల ప్రాంగణంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన వివరాలు వెల్లడించారు. ఇంటర్ ఎంపిసి విభాగంలో 468/470 మార్కులు 13 మందికి పైగా విద్యార్థులు సాధించారు, 467/470 మార్కులు 49మందికి పైగా విద్యార్థులు సాధించారు. 466/ 470 మార్కులు 125 మందికి పైగా విద్యార్థులు సాధించారు. 492/500 మార్కులు సాధించారు. విద్యార్థులు సాధించిన ఈ విజయాలకు సంతోషాన్ని తెలియజేస్తూ ఎస్సార్ విద్యాసంస్థల చైర్మన్ వరదారెడ్డి,డైరెక్టర్లు మధుక ర్‌రెడ్డి, సంతోష్‌రెడ్డి భవిష్యత్లో మరింత అత్యుత్తమైన మార్కులు సాధించేలా తీర్చిదిద్దుతామని ఆశాభావాన్ని వ్యక్తీకరించారు. ప్రతి సంవత్సరం రాష్ట్ర, జాతీయ స్థాయి పోటీ పరీక్షలలో అత్యుత్తమ ర్యాంకులు సాధిస్తున్న మా విద్యార్థులు ఈ సంవత్సరం ఐపిఈలో కూడా విశిష్ఠమైన మార్కులు సాధించా రు.

ఈ ఫలితాలు విద్యార్థులందరికి స్ఫూర్తిదాయకం కావాలని ఆకాంక్షించారు.

కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఖాయం : ఎమ్మెల్యే దొంతి



నవతెలంగాణ-నెక్కొండ

మన ప్రధానిగా రాహుల్ గాంధీకి మనం పట్టం కట్టేందుకు రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్‌కు భారీ మెజార్టీ కట్టబెట్టడంతో కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం కొలువుదీరనుందని ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారు. నెక్కొండ మండలం అలంకాని పేట గ్రామంలో సుమారు 100 కుటుంబాలు బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి సమక్షంలో చేరారు. రెడ్లవాడ సొసైటీ డైరెక్టర్లు కోరుకొండ మల్లయ్య, మాదా సుధాకర్, పొట్ట బత్తిని ఎలేందర్, మంగిశెట్టి రాజేశ్వర్, చీకటి వెంకన్న, చీకటి వెంకన్న, సొల్లోటి లక్ష్మయ్య ,తోట వెంకన్న, రాగిరి కుమారస్వామి, మాసం యాకసాయిలుతోపాటు 100 కుటుంబాలు ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి సమక్షంలో చేరగా కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దొంతి మాట్లాడుతూ రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో మహబూబాబాద్ పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి పోరిక బలరాంనాయక్‌కు నర్సంపేట నియోజకవర్గం నుంచి సంపూర్ణ మద్దతు తెలుపుతూ మన నర్సంపేట నియోజకవర్గం నుంచి భారీ మెజార్టీ ఇవ్వాలని, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు సైనికులుగా పని చేయాలన్నారు. కార్యక్రమంలో పిసిసి సభ్యులు సొంటిరె డ్డి రంజిత్ రెడ్డి, పెండెం రామానంద్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బక్కి అశోక్, శ్రీనివాస్, కర్నాటి పర్వతమ్మ,పెండ్యాల హరిప్రసాద్, కుసుమ చెన్నకేశవులు, లావుడియా తిరుమల్, రాచకొండ రఘు, గై లక్ష్మణ్, రావుల మైపాల్ రెడ్డి, రాంపల్లి శ్రావణ్, ఇదంపాక ప్రకాశం, సముద్రాల కనకయ్య పాల్గొన్నారు.

రక్తదానం ప్రాణదానంతో సమానం

- బ్లడ్ బ్యాంక్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ఆశాదేవి



నవతెలంగాణ-కాశిబుగ్గ

అవసరమైన వారికి సకాలంలో రక్తదానం చేయడం ప్రాణదానంతో సమానమని ఎంజీఎం బ్లడ్‌బ్యాంక్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ఆశాదేవి అన్నారు. గురువారం వరంగల్ దేశాయిపేట ప్రాంతానికి చెందిన సేవ స్వచ్ఛతసంస్థ ఆధ్వర్యంలో ఎంజీఎం రక్త నిధి కేంద్రంలో రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ ఆశాదేవి మాట్లాడుతూ రాష్ట్రంలో ఎండలు తీవ్రంగాఉండడంతో బాధితులు, క్షతగాత్రులు, గర్భిణీ స్త్రీలు, ఇతర రోగులకు సకాలంలో రక్తం అందుకు ప్రాణాలు కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమస్యను దృష్టిలో పెట్టుకొని మానవతా దృక్పథంతో తమ వంతు సామాజిక బాధ్యతగా సేవ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఎనిమిది మంది రక్తదానం చేయించడం అభినందనీయమన్నాడు. ఈసందర్భంగా రక్తదాన దాతలకు డాక్టర్ ఆశాదేవి ప్రశంసపత్రాలను అందజేసి సంస్థ నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో సేవా స్వచ్ఛంద సంస్థ ప్రధాన కార్యదర్శి అయిత ఉషా భాస్కర్, వ్యవస్థాపకుడు జూపాక రత్న ప్రణయ్, ల్యాబ్ టెక్నీషియన్లు శ్రీనివాస్, ప్రతిమ, రాజు రక్త దాతలు సందీప్, విజయ్, ఉపేందర్, అనిల్, రాహుల్, అవినాష్, జీవన్, తదితరులు పాల్గొన్నారు.

రెడ్డి కృతజ్ఞతా సభను విజయవంతం చేయాలి

నవతెలంగాణ-దామెర

రెడ్డి కార్పొరేషన్ ఏర్పాటు చేస్తున్నట్లు రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించడం పట్ల మే 2 న నిర్వహించనున్నా రెడ్డి కృతజ్ఞత సభను విజయవంతం చేయాలని రెడ్డి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గోపు జయపాల్ రెడ్డి పిలుపునిచ్చారు. గురువారం మండలంలోని దుర్గంపేట శివారులో జిల్లా అధ్యక్షుడు అర్జునుల కిషన్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో గోపూ జయపాల్ రెడ్డి హాజరై మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రెడ్డి కార్పొరేషన్ ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించడం పట్ల హర్షంవ్యక్తం చేస్తూ రాష్ట్ర ప్రభుత్వానికి మే 2న కతజ్ఞత సభను నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో రెడ్డి సంఘం జిల్లా అధ్యక్షుడు అర్జునుల కిషన్‌రెడ్డి, వీసం రమణారెడ్డి, మండల రెడ్డి సంఘం అధ్యక్షుడు కేతిపల్లి శ్రీధర్ రెడ్డి, కాంతాల రవీందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ నాయకుల సంబరాలు



నవతెలంగాణ-ఎల్కతుర్తి

మండల కేంద్రంలోని బస్టాండ్ కూడలి వద్ద కరీంనగర్ పార్లమెంట్ అభ్యర్థిగా వెలిశాల రాజేందర్‌రావును అధిష్టానం ఎంపీ అభ్యర్థిగా కేటాయించడం తో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తంగళ్ళపల్లి రమేష్ ఆధ్వర్యంలో బాణ సంచ పేల్చి సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కరీంనగర్ పార్లమెంటు స్థానానికి వెలిశాల రాజేందర్‌రావును ఎంపిక చేయడం చాలా సంతోషమన్నారు. హుస్నాబాద్ నియోజకవర్గంలో రాష్ట్ర బీసీ రవాణా శాఖ మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ గౌడ్‌ని ఏవిధంగా అయితే హుస్నాబాద్ ప్రజలు గుండెల్లో పెట్టుకొని గెలిపించారో అదేవిధంగా గ్రామస్థాయి కార్యకర్త నుంచి మొదలుకొని ఎమ్మెల్యే వరకు ప్రతి ఒక్కరు ఉన్న సమయాన్ని వృధా చేయకుండా, కాంగ్రెస్ పార్టీ గెలిపే లక్ష్యంగా ప్రతి ఒక్కరు పని చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు అంబాల స్వామి, ఓబీసీ గొడిశాల నరేష్ గౌడ్, శీలం అనిల్ కుమార్, పాక రమేష్, వినోద్ కుమార్, అడ్డూర్ కొమురయ్య, డాక్టర్ గుండేటి లక్ష్మీనారాయణ, బెజ్జంకి నరేష్, చల్లూరి వేణు, ములుగురి భాస్కర్, అంబాల మల్లేష్, మాటూరి కిషన్, గొడిశాల ప్రదీప్ గౌడ్,రమేష్‌చారి, బొంకూరి దిలీప్, అల్లకొండ మహేష్, బాలస్వామి, అంబాల వేణు, చిలుముల స్వామి, కొమ్మిడి రాజిరెడ్డి, అంబాల జగన్, అంబాల రాజు, కుర్ర ప్రకాష్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

ఏసీపీకి ఆహ్వాన పత్రిక అందజేత

నవతెలంగాణ-శాయంపేట

మండలంలోని పెద్దకోడపాక గ్రామానికి చెందిన భారత జాగతి రాష్ట్ర నాయకుడు అమ్మ అశోక్ స్థాపించిన అమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వేసవి రికార్డుల సాధనకై ప్రత్యేక సమ్మర్ క్యాంపు ప్రారంభోత్సవానికి పరకాల ఏసిపి కిషోర్ కుమార్ కు గురువారం ఆహ్వానం అందించినట్లు అమ్మ అశోక్ తెలిపారు. ఈ కార్యక్రమంలో దాసరి రవి, నాగెల్లి సురేష్, రాసమల్ల కృష్ణ, పాలకుర్తి శ్రీకాంత్, గణేష్, అవినాష్ పాల్గొన్నారు.

ఆడపిల్ల తల్లిదండ్రులకి సన్మానం



నవతెలంగాణ-సుబేదారి

ఆడపిల్ల జన్మించిన తల్లిదండ్రులకి స్వాగతం సుస్వాగతం అని జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి కె.మధురిమ అన్నారు. గురువారం మహిళా శిశు సంక్షేమ శాఖ హనుమకొండ జిల్లా, ఐసిడిఎస్ హనుమకొండ ప్రాజెక్ట్, పద్మాక్షి సెక్టార్‌లోని జులైవాడ అంగన్వాడీ కేంద్రంలో ఆడపిల్లకి జన్మనిచ్చిన తల్లిదండ్రులు రాజ్, రమ్యలకి సన్మాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమ ముఖ్యఉద్దేశ్యం ఆడపిల్లల ని ష్పత్తి పెంచడం, ఆడపిల్లలని పుట్టనివ్వడం, బ్రతకనివ్వడం, ఎదగనివ్వడం, రక్షించడం, చదివించడం అనే నినాదాన్ని ప్రజలలోకి తీసుకెళ్లి వారిలో చైతన్యం నింపడం ముఖ్య ఉద్దేశ్యమన్నారు. ఈ కార్యక్రమాన్ని జులైవాడ లోని కాలనీ వాసుల సమక్షంలో అంగన్వాడీ కేంద్రం వద్ద నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఐసిడిఎస్ సూపర్‌వైజర్ రాజ్య లక్ష్మి, ఐసిపిఎస్ సోషల్ వర్కర్ మేరుగు శ్రీనివాసులు, మహిళా సాధికారత జెండర్ స్పెషలిస్ట్ స్వర్ణలత, తల్లిదండ్రులు గడమల్ల రాజు రమ్య, గడమల్ల మల్లయ్య, రాజమణి, కె.అరుణ, బి.అరుణ, వాణి, కవిత, ఆశ కార్యకర్తలు, పద్మాక్షి సెక్టార్ అంగన్వాడీ టీచర్స్అండ్‌హెల్పర్స్ రాజమణి, సల్మా పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి ఎమ్మెల్సీ పరామర్శ

నవతెలంగాణ-శాయంపేట

మండలంలోని కొప్పులకు చెందిన తెలంగాణ ఉద్యమకారుడు జలుగూరి రవీందర్ ఇటీవల గుండెపోటుతో మరణించగా గురువారం మాజీ స్పీకర్, ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదనాచారి ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులకు ప్రగాఢసానుభూతి తెలియజేశారు. ఆయన వెంట బీఆర్ఎస్ మాజీ మండల అధ్యక్షులు గుర్రం రవీందర్, పిఏసిఎస్ డైరెక్టర్ బగ్గిరమేష్, పరకాల ఏఎంసి మాజీ డైరెక్టర్ నిమ్మల మహేందర్, నాయకులు ఆడప ప్రభాకర్, తడక సుదర్శన్ గౌడ్, సారయ్య, రవీందర్, తదితరులు పాల్గొన్నారు. అనంతరం నేరేడుపల్లి గ్రామంలో అడుప దిలీప్ వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు.



పోస్టల్ బీమా చెక్కు అందజేత

నవతెలంగాణ-లింగాలఘనపురం



మండలంలోని వడ్డిచర్ల గ్రామా నికి చెందిన కె సుకేశ్ ఇండి యా పోస్ట్ పేమెంట్ బ్యాంక్ ఆధ్వర్యంలో ప్రమాద బీమాటాటా పాలసీ(399) తీసు కున్నారు. కె .సుకేశ్ గ్రామ పంచా యతీగా కార్య దర్శి నర్మెట మండ లంలోని పని చేస్తున్నారు. ప్రమాద వశాత్తు రోడ్డు ప్రమాదంలో గాయపడి మరణించారు. పోస్టల్ బీమా పాలసీ చెక్కును బుధవారం వారి కుటుంబ సభ్యులకు రూ.10లక్షలు అందజేశారు.కార్యక్రమంలో పోస్టల్ సిబ్బంది, గ్రామస్థులు పాల్గొన్నారు.

భువనగిరి రోడ్‌షోక్ తరలిన బీఆర్ఎస్ శ్రేణులు

నవతెలంగాణ-బచ్చన్నపేట



భువనగిరిలో మాజీ ముఖ్య మంత్రి కల్వకుంట్ల చంద్ర శేఖరరావు రోడ్ షోకు గురువారం సాయంత్రం మండలం నుండి భారీగా బీఆర్ఎస్ శ్రేణులు తరలి వెళ్లారు. యాత్రను గిరిబోయిన భాగ్యలక్ష్మి అంజయ్య, మాజీ సర్పంచ్ల ఫోరం మండల అధ్య క్షుడు గంగం సతీష్ రెడ్డిలు జండా ఊపి ప్రారంభించారు. ఈ సంద ర్భంగా మండలంలోని నాయకులు తరలి వెళ్లారు.

బీజేపీకి ఓటేస్తే దేశం వినాశనమే

దాన్ని పాతరేస్తేనే దేశం బాగుపడ్తది

ఆకలి చావులు, మహిళా రక్షణ సంగతేంటి..?

ప్రజల కోసం నిరంతరం పోరాడేది ఎర్రజెండానే

మంద క్రిష్ణ బీజేపీకి ఓట్లేయమనడం సరైంది కాదు

సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎండీ అబ్బాస్

నవతెలంగాణ-స్టేషన్ ఘనపూర్



దేశం అవినీతి విముక్తి కావాలంటే, దేశ ప్రజలు సుభిక్షంగా ఉండాలంటే బీజేపీ గెద్ద దిగాలని, ప్రజా వ్యతిరేక బీజేపీని ప్రజలే పాతరేస్తారని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎండీ అబ్బాస్ అన్నారు. పార్లమెంటు ఎన్నికల నేపథ్యంలో పాలకుర్తి, స్టేషను ఘనపూర్ నియోజకవర్గాల విస్తతస్థాయి సమావేశం గురు వారం జిల్లా కార్యవర్గ సభ్యులు సింగారపు రమేష్ అధ్యక్షతన జరిగింది. ముఖ్య అతిథిగా సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎండీ అబ్బాస్ పాల్గొని మాట్లా డారు. పార్లమెంటు ఎన్నికలు మన కర్తవ్యం, మతోన్మాద బీజేపి పార్టీని ఓడిద్దాం, దేశాన్ని రక్షించుకుందామని అంశంపై వివరించారు. కేంద్రంలో బిజెపి అధికారంలోకి వస్తేనే ఎస్సీ వర్గీకరణ జరుగుతుందని మందకష్ణ మాదిగ అంటున్నాడని, బిజెపి రిజర్వేషన్లను ఖతం చేసే గద్ద మోడీ అని, అలాంటి బిజెపి పార్టీకి ఓట్లు వేయమని చెబుతున్న మందకష్ణ ఆ మాటలు మానుకోవాలని సూచించారు. బిజెపి రిజర్వేషన్లకే వ్యతిరేకమైన పార్టీయని, వద్దని, పెద్ద ఎత్తున ఉద్యమం చేసింది బిజెపియని, సుప్రీం కోర్టులో ఎస్సీ, ఎస్టీ అత్యాచార చట్టం అవసరం లేదని జడ్జిమెంట్ వస్తే దళితులు దేశవ్యాప్తంగా ఉద్యమిస్తుంటే, రాజస్థాన్, మధ్యప్రదేశ్ లలో తుపాకులతో 11మందిని పొట్టన పెట్టుకున్న చరిత్ర ఈ బిజెపికి ఉందని అన్నారు. దళితులకు గిరిజనులకు వ్యతిరేకమైన పార్టీ భారతీయ జనతా పార్టీ అని దాని పాతరపెడితేనే రిజర్వేషన్లు మిగులుతాయని మందకష్ణ అర్థం చేసుకోవాల్సిన పరిస్థితి ఎంతైనా ఉందన్నారు. ప్రస్తుత రాజకీయ పార్టీలు ప్రజల మధ్యపెట్టి బోల్తా కొట్టించే ప్రయత్నంలో ఉన్నదని ఈ పరిస్థితిలో కమ్యూనిస్టు పార్టీ ఎన్నికల వ్యవస్థలో ఎలా ఎదుర్కోవాలని పార్టీ ఆలోచిస్తున్నదని అన్నారు. మోసపూరిత మాటలు రెచ్చగొట్టే ప్రసంగాలతో, ఎన్నికలు వచ్చేంతవరకు ఓ పార్టీలో గెలిచినక మరో పార్టీకి వెళ్లి పరిస్థితి ప్రస్తుతం నాయకుల్లో ఉందని అన్నారు. ప్రజలు ఆలోచించి ఓటు వేయకపోతే దేశం అధోగతిపాలయ్యే ప్రమాదముందని అన్నారు. సమావేశంలో జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాపర్తి రాజు, రాపర్తి సోమయ్య, ఇర్రి అహల్య, జిల్లా కమిటీ సభ్యులు పొదల నాగరాజు, గంగాపురం మహేందర్, చిట్యాల సోమన్న, శబానా, పాలకుర్తి మండల కార్యదర్శి మాచర్ల సారయ్య, చిల్పూర్ మండల కార్యదర్శి సాదం రమేష్, సోమ సత్యం, బొడ్డు కర్నాకర్, గుండెబోయిన రాజు, గోసంగి శంకరయ్య కాసాని పుల్లయ్య, కడారి నర్సింగరావు పాల్గొన్నారు.

పాలకుర్తి రూరల్ : దేశంలో బీజేపీ ప్రభుత్వం మనువాదాన్ని పెంచిపోషిస్తూ హిందూ మతతత్వాన్ని ప్రచారం చేస్తూ మళ్లీ అధికారంలోకి రావాలని చూస్తుందని, ఆ పార్టీని లోక్‌సభ ఎన్నికల్లో చిత్తుగా ఓడించాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు ఎండీ అబ్బాస్‌అలీ అన్నారు. పాలకుర్తి నియోజకవర్గం కేంద్రంలోని శివం గార్డెన్లో గురువారం సీపీఐ(ఎం) పార్లమెంటరీ ఎన్నికల సన్నాహక సమావేశం సింగారపు రమేష్ అధ్యక్షత నిర్వహించారు. ఈ సమావేశానికి జిల్లా కార్యదర్శి కనకారెడ్డితో కలిసి అబ్బాస్ అలీ పాల్గొని మాట్లాడారు. దేశానికి మోడీ ప్రభుత్వం ప్రమాదకరంగా మారిందని, కార్మికుల వేతనాలు పెరగక పోగా నిత్యవసర వస్తువుల ధరలు రెట్టింపు అయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. పార్లమెంట్ భవనం ప్రారంభోత్సవానికి, రామ మందిర ప్రారంభోత్సవానికి రాష్ట్రపతిని పిలవకపోవడం రాష్ట్రపతి హోదాను కించపరిచినట్లు అయిందని విమర్శించారు. ఏం నేరాలు చేసినా, ఎంత దోచుకు తిన్నా బీజేపీలో చేరితే అన్ని కేసులు మాఫీ చేస్తున్న పరిస్థితి నెలకొందని, దీంతో ప్రజాస్వామ్య హక్కులను బీజేపీ కాలరాయేడమేనని దుయ్య బట్టారు. ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాపర్తి రాజు , రాపర్తిసోమయ్య ,జిల్లా కమిటీ సభ్యులు చిట్యాల సోమన్న, పోదల నాగరాజు ఎండి షబానా, మండల కార్యదర్శి మాచర్ల సారయ్య మండల కార్యదర్శి మహేందర్, సాధుల రమేష్ తదితరులు పాల్గొన్నారు.



పోలింగ్ కేంద్రాల్లో అన్ని రకాల వసతులు ఉండాలి

జిల్లా కలెక్టర్ రిజ్వానా బాషాషేక్

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

పోలింగ్ కేంద్రాలలో ఓటర్లకు అన్ని రకాల వసతులు కల్పించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రిజ్వానా బాషాషేక్ ఆదేశించారు. గురువారం జిల్లా కేంద్రం లోని ప్రభుత్వ జూనియర్ కళాశాలను సందర్శించి ఏర్పాటు చేసిన 5పోలింగ్ కేంద్రాల లో గల వసతులను జనగామ రిటర్నింగ్ అధికారి దేవరాయి కొమరయ్యతో కలిసి కలెక్టర్ పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతీ పోలింగ్ కేంద్రంలో ఓటర్లకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా నీడ కొరకు టెంట్, మంచినీరు, వైద్య సదుపాయాలు తదితర వసతులు ఏర్పాటు చేయాలన్నారు. అనంతరం ఓటరు సమాచార స్లిప్‌ల పంపిణీ విధానాన్ని అడిగి తెలుసుకుంటూ, ఇంటింటికి బిఎల్‌ఓలతో ఓటరు స్లిప్‌లు పంపిణీ చేయించాలన్నారు. కలెక్టర్ వెంట రిటర్నింగ్ అధికారి, ఆర్డీఓ కొమరయ్య, జనగామ తహసీల్దార్ వెంకన్న రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.



ప్రజలంతా సుభిక్షంగా ఉండాలి

ఎమ్మెల్యే కడియం శ్రీహరి

నవతెలంగాణ-స్టేషన్ ఘనపూర్

పెద్దమ్మ తల్లి ఆశీస్సులతో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. మండలంలోని ఇప్పగూడెం గ్రామంలో నిర్వహిస్తున్న ముదిరాజుల ఇలదైవం పెద్దమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ఠ, ఎల్లమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమంలో భాగంగా గురువారం ఆయన దర్శించుకున్నారు. పురోహితులు బొర్రా హరికిషన్‌శర్మ, పాండురంగశాస్త్రి, విజయ సుబ్రమణ్య సిద్ధాంతి వేద పండితుల ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా జరిగాయి. ముదిరాజులంతా బంధుమిత్రులతో మొక్కులు చెల్లించుకున్నారు.ఈ కార్యక్రమంలో గొడుగు ఐలయ్య , మునిగెల రమేష్, అన్నెపు రాజు, చైర్మన్ పిట్టల శ్రీనివాస్, వైస్ చైర్మన్ వెంకటేశ్వర్లు, కార్యదర్శి అన్నెపు యాకయ్య, మత్స్య పారిశ్రామిక సంఘం అధ్యక్షులు అన్నెపు రమేష్, లింగనబోయిన వీరస్వామి, కార్యదర్శి పిట్టల నరేందర్, డైరెక్టర్లు తొడెంగల ఐలయ్య, వీరమల్లు, ఎల్లయ్య, మల్లయ్య, కుమారస్వామి, మధు పాల్గొన్నారు.



ఆర్ఎంపీ, పీఎంపీలపై ఆంక్షలు ఎత్తేయాలి

నవతెలంగాణ-పాలకుర్తి రూరల్

ఆర్ఎంపీలపై ప్రభుత్వం ఆంక్షలు ఎత్తేయాలని తెలంగాణ ఆర్ఎంపీ, పీఎంపీ వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు పసునూరి సత్యనారాయణ అన్నారు. గురువారం పాలకుర్తి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. 30 ఏండ్లుగా గ్రామీణ ప్రాంతాల్లో వైద్యం చేస్తున్న ఆర్ఎంపీ, పీఎంపీలను గత ప్రభుత్వం గుర్తించి 428జీవో ఇచ్చిందని, దానిలో భాగంగా ప్రతి గ్రామీణ వైద్యుడు పది నెలలు ఏరియా హాస్పిటల్‌లో ట్రైనింగ్ చేసినట్టు తెలిపారు.కొద్ది రోజులుగా అధికారులు ఆర్ఎంపి వైద్యులపై దాడులు, తనిఖీలు చేయడం సరికాదన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు పెందోట వెంకటాచారి, మండల ప్రధాన కార్యదర్శి నాగన్న, మండల ఉపాధ్యక్షులు పి సుధాకర్, పి సోమేశ్వర్, మండల వైద్యులు రాజశేఖర్, రాములు, హరికష్ణ, తదితరులు పాల్గొన్నారు.



మలేరియా వ్యాధి నివారణపై అవగాహన

నవతెలంగాణ-పాలకుర్తి రూరల్

మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్ర మెడికల్ ఆఫీసర్ డాక్టర్ స్ఫూర్తి స్పందన ఆధ్వర్యంలో గురువారం దోమలను నిర్మూలిద్దాం-దోమల ద్వారా వచ్చే వ్యాధులను నివారిద్దాంలి అని నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మలేరియా వ్యాధి ఆడ అనాఫిలిస్ జాతికి చెందిన దోమకాటు వలన ఒకరి నుండి ఇంకొకరికి వ్యాపిస్తుందని,మీ ఇంటి పరిసరాలలో పగిలిపోయిన పాత్రలు టైర్లలో నిల్వ ఉన్న వర్షపు నీటిని లేకుండా చూసుకోవడం ద్వారాను, ప్రతి శుక్రవారం ఫ్రైడే డ్రైడే పాటిస్తూ ఇంటిలో నిల్వ ఉన్న నీటిని పారబోయడం ద్వారాను, ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా చిన్నచిన్న మురికి నీటి గుంటలు మట్టితో పూడ్చడం ద్వారాను, త్రాగటానికి ఇతర అవసరాల కోసం నిల్వ ఉంచిన నీటిపై మూతలు ఉంచడం ద్వారాను ఇలాంటి సులువైన పద్ధతుల ద్వారా దోమల వద్దిని అరికట్టవచ్చని సూచించారు.కార్యక్రమంలో డాక్టర్ స్ఫూర్తి స్పందన, ఎచ్.ఈ.ఓ శ్రీనివాస్‌రెడ్డి, పి.ఎచ్.ఎన్ లిల్లీ డెబోరా, ఎమ్.ఎచ్.పి.ఎస్ చందర్, ఇంద్రాణి, వేణు కుమార్,సల్మాన్ రాజ్, లత, శ్రీదేవి,ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

గ్రామీణ వైద్యశాలల నిర్మాణ పనులు పూర్తి చేయాలి

నవ తెలంగాణ-జనగామ కలెక్టర్



గ్రామీణ వైద్యశాలల(సబ్ సెంటర్ల) నిర్మాణ పనులు వేగ వంతంగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ తెలిపారు. గురువారం కలెక్టర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో వైద్యశాఖ ఆధ్వర్యంలో నిర్మిస్తున్న 77 గ్రామీణ వైద్యశాలల సబ్ సెంటర్ల నిర్మాణ పనులను సంబంధిత వైద్య శాఖ అధికారులు, పంచాయతీ రాజ్ అధికారితో కలిసి కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జాతీయ ఆరోగ్య మిషన్ ద్వారా నిర్మిస్తున్న గ్రామీణ వైద్యశాలల సబ్ సెంటర్ల నిర్మాణాలు త్వరితగతిన చేపట్టి ప్రజలకు అందుబాటులోకి తేవాలన్నారు. 77సబ్ సెంటర్ల నిర్మాణాలలో పూర్తయిన 8సబ్ సెంటర్ లను ఇంజనీరింగ్ అధికారులు వైద్య శాఖ అధికారులకు అప్పగించాలన్నారు. 15వ ఫైనాన్స్ కింద మంజూరైన 6 సబ్ సెంటర్ల నిర్మాణ పనులను కూడా త్వరితగతిన చేపట్టాలన్నారు. మరో 9 ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాలకు మరమ్మత్తులు చేపట్టాలన్నారు. సమావేశంలో జిల్లా పంచాయతీ రాజ్ అధికారి చంద్రశేఖర్, జిల్లా వైద్య శాఖ అధికారి హరీష్ రాజ్, ఉపవైద్య శాఖ అధికారులు డాక్టర్ సుధీర్, డాక్టర్ శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

ప్రాజెక్టు నిర్మాణ పనులకే ఇసుక సేకరణ

ప్రాజెక్టు నిర్మాణ పనులకు మాత్రమే ఇసుక సేకరణకు అనుమతులు ఇస్తున్నట్లు జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ తెలిపారు. గురువారం కలెక్టర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో దేవాదుల ఎత్తిపోతల పథకంలో భాగంగా పాలకుర్తి రిజర్వాయర్ నిర్మాణానికి సంబంధించి దేవరుప్పుల మండలంలోని గొల్లపల్లి చెక్ డ్యామ్ నుండి ఇసుకను సేకరించేందుకు జిల్లా స్థాయి ఇసుక కమిటీ సమావేశం నిర్వహించారు. కలెక్టర్ ఆధ్వర్యంలో జరిగిన ఇసుక కమిటీ సమావేశంలో నీటిపారుదల, మైన్స్, భూగర్భ జల శాఖ, పంచాయతీ , గ్రామీణ నీటి సరఫరా శాఖల అధికారులు పాల్గొని ఇసుక సేకరణ పై సమీక్ష జరిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ గొల్లపల్లి చెక్‌డ్యాం నుండి ఇసుక సేకరించనున్న విధానాన్ని మ్యాపు ద్వారా పరిశీలించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ పాలకుర్తి రిజర్వాయర్ పనులకు మాత్రమే ఇసుక సేకరణ జరగాలని, అందుకుగాను స్టాక్ పాయింట్ ఏర్పాటు చేసుకోవాలని అన్నారు. ఇసుక తరలించే టిప్పర్ల వాహనాల ముందు భాగంలో బ్యానర్లు కట్టించాలని, జి.పి.ఎస్. ఏర్పాటు చేసి లైసెన్స్ కాపీ అందజేయాలని సూచించారు. సంబంధిత ఇసుక రవాణా వివరాలను గ్రామపంచాయతీలోను, మండల రెవెన్యూ అధికారి కార్యాలయంలోనూ నోటీస్ బోర్డులో ప్రదర్శింపచేయాలన్నారు. ఈ సమా వేశంలో జిల్లా పంచాయతీ అధికారి అనిల్ కుమార్, జనగామ డివిజన్ నీటిపారుదల అధికారి ప్రవీణ్, ఏడి మైన్స్ విజయ్ కుమార్, ఏడి గ్రౌండ్ వాటర్ అశోక్ తదితరులు పాల్గొన్నారు.

పేద ప్రజల పక్షాన పోరాడేదే సీపీఐ(ఎం)

భువనగిరి పార్లమెంట్ సీపీఐ(ఎం) అభ్యర్థి జహంగీర్

నవతెలంగాణ-జనగామ



ప్రజల పక్షాన పోరాడే సీపీఐ(ఎం) పార్టీయేనని భువనగిరి పార్లమెంట్ సీపీఐ(ఎం) అభ్యర్థి ఎండీ జహంగీర్ అన్నారు. బుధవారం రాత్రి జనగామ మండలంలోని ఎర్రగొల్లపహాడ్, మరిగడి, గానుగు పహాడ్, వడ్లకొండ, పసరమడ్ల గ్రామాల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భగా జహంగీ ర్‌కు ప్రజలు ఆటపాటలు, మంగళ హార తులతో స్వాగతం పలికి ఆశీర్వదించారు. ఈ సంద ర్భంగా జహంగీర్ మాట్లాడుతూ కమ్యూనిస్టుల పోరాట ఫలితమే ఉపాధి హామీ చట్టం వచ్చిందని తెలి పారు. 35ఏండ్లుగా పేద ప్రజల కోసం అనేక పోరా టాలు ఉద్యమాలు నిర్వహించిన తనను అధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కేంద్రంలో అధికారంలో ఉన్న నరేంద్ర మోడీ ప్రభుత్వం ఉపాధి కూలీల పొట్టలు కొడుతూ నిధులకు కోత పెట్టిందని అన్నారు. మోడీ ప్రభుత్వం ఉపాధి హామీ చట్టాన్ని తీసేయాలని ఆలోచన వెనక్కి తీసుకొని, పని దినాలు కూడా 200 రోజులు పెంచి గిట్టుబాటు కూలిరేట్లను కట్టించి ఎండ తీవ్రతలకు తట్టుకునేలా టెంట్లు, తాగునీరు తదితర మౌలిక వసతులు కల్పించి ఉపాధి హామీ చట్టాన్ని రక్షించా లన్నారు. ఈ ప్రచార కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి, రాష్ట్ర కమిటీ సభ్యులు ఎంవీ రమణ, బుర్రి ప్రసాద్, సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి పుప్పాల శ్రీకాంత్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సాంబరాజు యాదగిరి, రాపర్తి రాజు,ఇర్రి అహల్య, జనగామ మండల కార్యదర్శి బోడ నరేందర్, జిల్లా కమిటీ సభ్యులు పోత్కనూరి ఉపెందర్, బూడిద గోపి, మిట్యానాయక్, నాయ కులు దర్శ బిక్షం, కన్నెబోయిన బాలరాజు, బండి రాజులు శ్రీరాములు, గూండెల్లి రాజు, శ్రీనివాస్, బోడ రాములు, బాల్నే కిష్టయ్య, రామచొక్కం, బి.మల్లేష్, రాజు, సందీప్, పాల్గొన్నారు.

ప్రైవేటుకు ధీటుగా అంగన్‌వాడీ కేంద్రాలు

నవతెలంగాణ-చెన్నారావుపేట

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు శిశు స్త్రీ సంక్షేమం కోసం అంగన్వాడి కేంద్రాల ద్వారా వివిధ రకాలైన పోషకాహార పదార్థాలను ఉచితంగా అందిస్తుందని ఈ పథకం ద్వారా వచ్చే వస్తువులను పిల్లలు, బాలింతలు సద్వినియోగం చేసుకోవాలని అంగన్వాడి టీచర్ విజయలక్ష్మి అన్నారు. గురువారం మండల కేంద్రంలోని ఉప్పరపల్లి గ్రామంలో ఎర్లీ చైల్ కేర్ ఎడ్యుకేషనల్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ప్రైవేటు పాఠశాలలకు దీటుగా అంగన్వాడి కేంద్రాలలో ఇంగ్లీష్ తో పాటు తెలుగు మధ్య మాల్లో నాణ్యమైన విద్య బోధనతోపాటు పౌష్టికాహారాన్ని గర్భిణీలకు పిల్లలకు అందిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు బి రజిత , సరోజన, ఆయాలు నీలమ్మ, కట్టమ్మ, శారద, కమలమ్మ, గర్భిణీ స్త్రీలు బాలింతలు తదితరులు పాల్గొన్నారు.

మేడే ఉత్సవాలను ఘనంగా జరుపుకోవాలి

నవతెలంగాణ -హనుమకొండ చౌరస్తా

మేడే ,ఉత్సవాలను ప్రతి మండల కేంద్రాలు, కార్మిక పని ప్రదేశాల్లో జెండా ఆవిష్కరించుకుని ఘనంగా ఉత్సవాలను జరుపుకోవాలని ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు వేల్పుల సారంగపాణి సూచించారు. మే డే ఉత్సవాలను జయప్రదం చేయడం కోసం గుంటి రాజేందర్ అధ్యక్షతన హనుమకొండలోని పెగడపల్లి డబ్బాల సెంటర్‌లో, ఏఐటియుసి అనుబంధం భవన నిర్మాణ కార్మికుల సంఘం ఆధ్వర్యంలో మే డే, పోస్టర్‌ను సారంగపాణి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసి గుంటీ రాజేందర్, జనార్ధన్, గాండ్ల రవి, రమేష్, సతీష్, రెడ్డి, పూజారి అమతయ్య, దేవేందర్, శేషయ్య, తదితరులు పాల్గొన్నారు.

27న జనజాతర జిల్లా సదస్సు

నవతెలంగాణ-స్టేషన్ ఘనపూర్

పూలే, అంబేద్కర్ జనజాతర జిల్లా సదస్సును జయప్రదం చేయాలని రజక సంఘం వత్తిదారుల సంఘం జిల్లా అధ్యక్షుడు మైలారం వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. గురువారం నియోజకవర్గ కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ ఏప్రిల్ 11న మహాత్మ జ్యోతి రావు పూలే జయంతి, ఏప్రిల్ 14న డా. బీఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలను పురస్కరించుకుని రాష్ట్ర వ్యాప్తంగా జన జాతర సదస్సులు నిర్వహించాలని సామాజిక సంఘాల పిలుపులో భాగంగా జనగామ జిల్లాలో ఈ నెల 27న గాయత్రి ఫంక్షన్ జరగనుందని దళిత, గిరిజన, మైనార్టీ, కల్లు గీత, చేనేత, మత్స్యకారుల, గొర్రెలు, మేకల పెంపకం, రజక, నాయీ బ్రాహ్మణ, వడ్డెర, విశ్వ కర్మ సంఘాలతో పాటు, కవులు, కళాకారులు పాల్గొనాలని కోరారు.

వారంలోగా కూలీ డబ్బులు చెల్లింపు

నవతెలంగాణ -జనగామ కలెక్టరేట్

ఉపాధి హామీ కూలీలకు వారంలోగా డబ్బులు చెల్లిస్తామని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ హామీ ఇచ్చారు. గురువారం జిల్లాకలెక్టర్ జనగామ మండలంలోని ఎర్ర గొల్లపహాడ్ గ్రామాన్ని సందర్శించగా ఉపాధిహామీ కూలీలు తమకు పోస్టల్ పేమెంట్స్ పెండింగ్ ఉన్నాయని కలెక్టర్ దృష్టికి తీసుకురావడంతో తక్షణం చర్యలు తీసుకోవాలని డిఆర్ డిఓ మొగులప్పను ఆదేశించారు. అంతేగాక ఎంపీడీవోను గ్రా మాన్ని సందర్శించి కూలీలకు తెలియజెప్పాలని కలెక్టర్ ఆదే శించారు. డి ఆర్ డి ఓ, ఎంపిడిఓ లు జనగామ లోని హెడ్ పోస్ట్ ఆఫీస్‌ను సందర్శించి పెండింగ్ వేతనాలపై విచారించగా పోస్ట్ ఆఫీస్ అధికారులు వారం రోజుల్లో చెల్లించే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. అనంతరం కలెక్టర్ ఆదేశాల మేరకు డిఆర్‌డిఓ, ఎంపీడీవోలు కలిసి గ్రామాన్ని సంద ర్శించి కూలీలకు కలిసి వారం రోజుల్లో పోస్టాఫీసు ద్వారా చెల్లిస్తామని హామీ ఇచ్చారు.



ప్రభుత్వ అనుమతి లేని కళాశాలను మూసివేయాలి

నవతెలంగాణ-సుబేదారి

ప్రభుత్వ అనుమతి లేని కళాశాలను మూసివేయాలని కళాశాల చైర్మన్ ,కళాశాల ప్రిన్సిపాల్‌పై కఠిన చర్యలు తీసుకోవాలని, లేనిచో జిల్లాలో పెద్ద ఎత్తున ఆందోళనకు సిద్ధం అని స్వేరో స్టూడెంట్ యూనియన్ జిల్లా అధ్యక్షులు ఎల్తురి సాయికుమార్ అన్నారు. సుబేదారిలోని ఆర్ట్స్, సైన్స్ కళాశాలలో ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సమావేశానికి స్వేరో స్టూడెంట్ యూనియన్ హన్మకొండ జిల్లా అధ్యక్షులు ఎల్తురి సాయి కుమార్ హాజరై మాట్లాడారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో వేసవికాలంలో జూనియర్ కళాశాలలో ప్రభుత్వ అనుమతి లేకుండా ఎలాంటి తరగతులు నిర్వహించరాదని ఇంటర్ బోర్డు కమిషనర్ సష్టమైన పత్రిక ప్రకటన విడుదల చేసినప్పటికీ ప్రభుత్వ ఆదేశాలకు విరుద్ధంగా హన్మకొండ లోని చింత గట్టు లోని ఓ ప్రవేట్ జూనియర్ కళాశాల తరగతులు నిర్వహిస్తున్నదని వెంటనే కళాశాలను సీజ్ చేయాలని డిమాండ్ చేశారు.కళాశాలకు ఒక్క బ్రాంచ్‌కి అనుమతి ఉన్నప్పటికీ అదనంగా మరో రెండు బ్రాంచ్‌లు అక్రమంగా ప్రభుత్వ అనుమతి లేకుండా నడుపుతున్నదని, ఐఐటి, నీట్ పేరుతో అమాయక తల్లిదండ్రుల వద్ద, విద్యార్థుల వద్ద లక్షల లక్షల రూపాయల ఫీజులు తీసుకుంటున్నారని, వెంటనే కళాశాల గుర్తింపు రద్దు చేసి కళాశాల చైర్మన్ పై మరియు కళాశాల ప్రిన్సిపాల్‌పై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. దళిత బహుజన విద్యార్థి సంఘాల విద్యార్థి నాయకులు వెళ్లి అక్రమంగా కళాశాల నడుపుతున్నారని న్యాయంగా అడుగుతే వారిపై దౌర్జన్యానికి దిగి అవమానపరిచేలా దూషించిన కళాశాల చైర్మన్ ప్రిన్సిపాల్‌పై కఠిన చర్యలు తీసుకోవాలని, లేనిచో అన్ని విద్యార్థి సంఘాలను కలుపుకుని దశల వారిగా పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరిం,చారు. కార్యక్రమంలో యూనివర్సిటీ విద్యార్థి నాయకులు చెన్నూరి సాయి కుమార్, అభిషేక్, వంశీ, శివ, అర్జున్, మత్యుంజయ్, శరత్, తదితరులు పాల్గొన్నారు.

డెయిరీ సైన్స్‌లో వికసించిన 'సుమ'

- జిల్లా మూడో ర్యాంకు సాధించిన విద్యార్థిని



నవతెలంగాణ-మహబూబాబాద్

సాధారణ ఇంటర్మీడియట్ కోర్సులకు భిన్నంగా తాను ఎంతో ఇష్టపడి ఎంచుకున్న డెయిరీ సైన్స్ కోర్సులో మహబూబాబాద్ జిల్లా కేంద్రానికి చెందిన సామాజిక సేవకురాలు, జంతు ప్రేమికురాలు, నేనుసైతం స్వచ్ఛంద సేవా సంస్థ సభ్యురాలు మహ్మద్ సుమ జిల్లా స్థాయిలో మూడో ర్యాంకు సాధించింది. నెల్లికుదురు మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో డెయిరీ సైన్స్ ప్రథమ సంవత్సరం పరీక్షలు రాసిన సుమ బుధవారం విడుదలైన ఫలితాల్లో 477/500 మార్కులు సాధించింది. ఇదిలా ఉండగా దంతాలపల్లి మండల కేంద్రానికి చెందిన గునిగంటి శివ 483, నెల్లికుదురు మండల కేంద్రానికి చెందిన వెన్నం రవళి 481మార్కులు సాధించి జిల్లా స్థాయిలో ప్రథమ, ద్వితీయ స్థానాలలో నిలిచారు. అత్యుత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను కళాశాల ప్రిన్సిపల్ ఎ శ్రీనివాస్‌రెడ్డి, డెయిరీ లెక్చరర్ కొత్త సుభాష్, అధ్యాపకులు ఎం. ప్రకాష్‌బాబు, బంటు కవిరాజ్, యాకన్న, సతీష్ అభినందించారు.

ఆర్‌ఎంపీలు, పీఎంపీలు హద్దులు దాటి వైద్యం చేయొద్దు

అయోధ్యపురం వైద్యాధికారి యమున



నవతెలంగాణ-గూడూరు

మండలంలోని అయోధ్య పురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని ఆర్‌ఎంపీలు పీఎంపీలు హద్దులు దాటి వైద్యం చేయవద్దని ప్రభుత్వ పరమైన చర్యలు తీసుకుంటామని అయోధ్య పురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య అధికారి బి యమునా హెచ్చరించారు. ఎవరైనా మీ దగ్గరికి వస్తే ప్రథమ చికిత్స మాత్రమే చేయాలని, గ్లూకోస్ బాటిళ్ల, ఇంజెక్షన్ వేయడానికి అర్హత లేదన్నారు. నిబంధనలకు విరుద్ధంగా వైద్యం చేస్తే ప్రథమ చికిత్సలయాన్ని సీజ్ చేసి క్రిమినల్ కేసు నమోదు చేస్తామని హెచ్చరించారు.



ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలి

మున్సిపల్ కమిషనర్ శాంతికుమార్

నవతెలంగాణ-తొర్రూరు

పార్లమెంటు ఎన్నికలలో ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని మున్సిపల్ కమిషనర్ శాంతి కుమార్ అన్నారు. తొర్రూరు మున్సిపాలిటీ కార్యాలయంలో గురువారం మెప్మా సిబ్బందితో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ లోక్‌సభ ఎన్నికల్లో ఓటు హక్కు కలిగి ఉన్న ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని ప్రతిజ్ఞ చేశారు. ప్రతి ఒక్కరూ ఓటు హక్కుపై అవగాహన కలిగి ఉండాలని, ఓటు హక్కు అనేది వజ్రాయుధం లాంటిదన్నారు. ఈ కార్యక్రమంలో డిఎంసి విజయ, వార్డు ఆఫీసరు లావణ్య, మెప్మా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



8 మంది బైండవర్

తాసిల్దార్ కోడి చింతల రాజు

నవతెలంగాణ నెల్లికుదురు

8 మందిని బైండోవర్ చేసినట్లు గురువారం తహసిల్దార్ కోడి చింతల రాజు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని రామన్నగూడెం గ్రామంలో లా అండ్ ఆర్డర్ కి ఇబ్బందులు జరగకుండా ఉండేందుకే ఈ ఎనిమిది మందిని ఇరు వర్గాలను బైండవర్ చేసినట్లు తెలిపారు వారిని వారి సొంత పూచికతో విడుదల చేసినట్లు తెలిపారు



కాంగ్రెస్ ఇంటింటి ప్రచారం

నవతెలంగాణ-బయ్యారం

బయ్యారం మేజర్ గ్రామపంచాయతీలో మహిళా కాంగ్రెస్ పార్టీ నాయకత్వంలో మహబూబాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ అభ్యర్థి పోరిక బలరాంనాయక్‌ను అధిక మెజార్టీతో గెలిపించాలని కోరుతూ గురువారం సంతరోడ్డు నుండి ఇంటింటికి తిరుగుతూ మహిళలకు బొట్టు పెట్టి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా మహిళ నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ మహిళా సాధికారత కోసం మహాలక్ష్మి పథకం చేపట్టిందని, ప్రభుత్వం ఏర్పడిన వంద రోజుల్లోనే ఆరు గ్యారంటీ పథకాలు అమలు చేసిందన్నారు.కార్యక్రమంలో మహబూబాబాద్ జిల్లా మహిళా ఉపాధ్యక్షురాలు కొండపల్లి లక్ష్మి, ఎంపీటీసీలు తిరుమల శైలజరెడ్డి, తమ్మిశెట్టి కుమారి, సొసైటీ డైరెక్టర్ చెరుకుపల్లి నాగమణి, మండ రేణుక, మాలోద్ పార్వతి, సూరం లక్ష్మి, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాయిని శ్రీనివాస్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కంబాల ముసలయ్య, సొసైటీ ఛైర్మెన్ మూల మధుకర్‌రెడ్డి, జిల్లా కార్యదర్శి ములుకూరి వీరారెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ వేల్పుల శ్రీనివాస్, ఎంపీటీసీ బానోత్ మోహన్, సొసైటీ డైరెక్టర్ తిరుమల ప్రభాకర్ రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ తొట్టి కిష్ణ, మాజీ ఎంపీటీసీ మంగీలాల్, మధుకర్ రాజు, పగడాల శ్రీనివాస్, చెరుకు పల్లి నర్సయ్య, బరిగేల ఉపేందర్, కలింగరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మేయర్ సుధారాణి రాకను వ్యతిరేకిస్తున్నాం

- ఆమె చెల్లని రూపాయితో సమానం

- 20వ డివిజన్ కార్పొరేటర్ గుండేటి నరేంద్రకుమార్

నవతెలంగాణ కాశిబుగ్గ

నగర మేయర్ గుండు సుధారాణి కాంగ్రెస్ పార్టీలో చేరడాన్ని వ్యతిరేకిస్తున్నామని 20వ డివిజన్ కార్పొరేటర్ గుండేటి నరేంద్ర కుమార్ అన్నారు. మీరు సుధారాణి కాంగ్రెస్ పార్టీలో చేరడానికి వ్యతిరేకిస్తూ తూర్పు నియోజకవర్గం కార్పొరేటర్లతో గురువారం రాత్రి ఓసిటి సమీపంలోని రాంకీ లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో కార్పొరేటర్ గుండేటి నరేంద్ర కుమార్ మాట్లాడుతూ మేయర్ సుధారాణి అవినీతిమయమైన నాయకురాలని ఆమెను సొంత పార్టీ బీఆర్‌ఎస్ పట్టించుకోలేదని అన్నారు. సుధారాణి చెల్లని పైసా అని తన నెత్తి మీద ఒక్క రూపాయి పెట్టితే పావలాకు కొనేవారు కూడా లేరని విమర్శించారు. సొంత పార్టీ అయిన బారాస నే ఆమెను మేయర్ గా గుర్తించడం లేదని ఎక్కడ అవిశ్వాస తీర్మానం ప్రవేశపెడితే తన పదవి పోతుందోనని భయంతో దొడ్డి దారిన కాంగ్రెస్ పార్టీలో చేరిందన్నారు. మేయర్ నీతి నిజాయితీ గా ఉంటే మంత్రి కొండా సురేఖ సమక్షంలో లేదా బుధవారం మడికొండలో జరిగిన రేవంత్ రెడ్డి బహిరంగ సభలో కాంగ్రెస్ పార్టీలో చేరి ఉండేదని అన్నారు. ఆమెతో పాటు కాంగ్రెస్ పార్టీలో ఒక్కరు కూడా వెళ్లలేదంటే ఆమె స్థానం ఎలా ఉందో అర్థమవుతుందన్నారు. అవినీతిమయమైనా మేయర్ సుధారాణి ప్రజల నుండి దోచుకున్న ప్రతి రూపాయిని వదలబోమన్నారు. గుండు సుధారాణి కాంగ్రెస్ పార్టీలో చేర్చుకోవడం ద్వారా ప్రజల్లో పార్టీ పలుచన అయ్యే అవకాశం ఉందని కాబట్టి ఆమె చేరికను కాంగ్రెస్ పార్టీ అధిష్టానం మరోసారి పునరాలోచన చేయాలని అన్నారు. ఈ సమావేశంలో తూర్పు నియోజకవర్గం కార్పొరేటర్లు కావటి కవిత,సురేష్ జోషి,బాల్నే సురేష్, కేడల జనార్ధన్, రామ తేజస్విని, ఆకుతోట శిరీష్, అరుణ సుధాకర్, వస్కుల బాబు, చింతకుల అనిల్, పద్మ, తదితరులు పాల్గొన్నారు.

దోమల నివారణకు ప్రతి ఒక్కరూ బాధ్యత తీసుకోవాలి

నవతెలంగాణ-గార్ల

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుని దోమల నివారణకు ప్రతి ఒక్కరూ బాధ్యత తీసుకోవాలని జిల్లా మలేరియా అధికారి డాక్టర్ ఎ.నాగేశ్వరరావు అన్నారు.ప్రపంచ మలేరియా దినోత్సవాన్ని పురస్కరించుకొని మండలంలోని ముల్కనూరు గ్రామంలో పిహెచ్‌సిని గురువారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వైద్యులు, సిబ్బందికి నిర్వహించిన అవగాహన సదస్సులో నాగేశ్వరరావు మాట్లాడుతూ ప్రాణాంతకమైన దోమల వలన మలేరియా, మెదడు వాపు,బోదకాలు,డెంగ్యూ, చికెన్ గున్యా తదితర వ్యాధులు ప్రబలి ప్రాణాంతకంగా మారుతాయని అన్నారు. ఇంటి పరిసరాలలో మురుగునీరు నిల్వ లేకుండా చూడాలని, పాత టైర్లు, కొబ్బరి చిప్పలు, సంపులు, ఓవర్ హెడ్ ట్యాంకు లు, ప్లాస్టిక్ పాత్రలలో నీరు నిల్వ లేకుండా చూడాలని అన్నారు. దోమలు రాకుండా దోమ తెరలు వాడాలని, కిటికీలను మూసి వేయాలని సూచించారు. దోమల నివారణ పట్ల అయా గ్రామాలలో ప్రజలకు నిత్యం అవగాహన కల్పించాలని, దోమల నివారణకు వైద్య సిబ్బంది అన్ని రకాల చర్యలు తీసుకోవాలని వైద్య సిబ్బందికి సూచించారు. కార్యక్రమంలో పిహెచ్‌సి వైద్యులు డాక్టర్ రాజ్‌కుమార్ జాదవ్, రవితేజ, నవీన్‌కుమార్, సిబ్బంది శ్రీహరి, ఇస్మాయిల్ బేగ్, బుజ్జమ్మ ఏఎన్ఎంలు, అశాలు తదితరులు ఉన్నారు.



కడియం కావ్యను భారీ మెజార్టీతో గెలిపించాలి

కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్చార్జి ఝాన్సీ రాజేందర్‌రెడ్డి

నవతెలంగాణ-పెద్దవంగర

రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో వరంగల్ కాంగ్రెస్ అభ్యర్థి కడియం కావ్యను భారీ మెజార్టీతో గెలిపించాలని పాలకుర్తి నియోజకవర్గ ఇన్చార్జి హనుమండ్ల ఝాన్సీ రాజేందర్‌రెడ్డి అన్నారు. మండలంలోని వడ్డెకొత్తపల్లి గ్రామానికి చెందిన పలువురు బీఆర్‌ఎస్ ముఖ్య నాయకులు గురువారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. వీరికి ఆమె కండువా కప్పి, పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. రాష్ట్రంలో బీఆర్‌ఎస్ పార్టీకి కాలం చెల్లిందన్నారు. రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఆరు గ్యారెంటీ పథకాలకు ఆకర్షితులై కాంగ్రెస్‌లో చేరుతున్నారని చెప్పారు. కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమన్నారు. కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రజలను మోసం చేశారని, బీఆర్‌ఎస్, బీజేపీ పార్టీలను నమ్మొద్దన్నారు. పార్టీలో చేరిన నాయకులకు సముచిత స్థానం కల్పిస్తామని హామీ ఇచ్చారు. కడియం కావ్య గెలుపు కోసం పార్టీ శ్రేణులు సైనికుల్లా పనిచేయాలని దిశా నిర్దేశం చేశారు. పార్టీలో చేరిన వారిలో ఏఎంసీ కొడకండ్ల మాజీ చైర్మన్ ముత్తినేని రమాదేవి శ్రీనివాస్, తంగెళ్ళపల్లి మల్లికార్జున చారి తదితరులు ఉన్నారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు ముద్దసాని సురేష్, మాజీ జెడ్పీ ఫ్లోర్ లీడర్ నెమరుగొమ్ముల ప్రవీణ్ రావు, సీనియర్ నాయకులు జాటోత్ నెహ్రూ నాయక్, పీఏసీఎస్ చైర్మన్ కాకిరాల హరిప్రసాద్, ఉపాధ్యక్షుడు రంగు మురళి గౌడ్, సలిదండి సుధాకర్ పాల్గొన్నారు.



బీఎస్పీ వరంగల్ ఎంపీ అభ్యర్థిగా పంజ కల్పన నామినేషన్

నవతెలంగాణ-తొర్రూరు

తొర్రూర్ డివిజన్‌కు చెందిన పంజ కల్పన వరంగల్ పార్లమెంట్ స్థానానికి బీఎస్పీ అభ్యర్థిగా గురువారం నామినేషన్ దాఖలు చేశారు. నామినేషన్ వేయటానికి ముందుగా హనుమకొండలోని అంబేద్కర్ విగ్రహానికి బీఎస్పీ ముఖ్య నాయకులతో కలిసి పూలమాలలు వేశారు. అనంతరం బీఎస్పీ పార్టీ నాయకులు బీఫాంను కల్పనకు అందజేశారు. అనంతరం కల్పన బీఎస్పీకి సంబంధించిన బీఫాం పత్రాలతో కలెక్టర్ కార్యాలయానికి వెళ్లి కలెక్టర్ ప్రావీణ్యకు నామినేషన్ పత్రాలను అందజేశారు.ఈ సందర్భంగా వరంగల్ పార్లమెంట్ బీఎస్పీ అభ్యర్థి కల్ప, బీఎస్పీ ముఖ్య నాయకులు మాట్లాడుతూ బహుజనులు, పేదల సంక్షేమం కేవలం బీఎస్పీ పార్టీతోనే సాధ్యమవుతుందని అన్నారు. త్వరలో జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో బీఎస్పీ పార్టీ అభ్యర్థి అయిన తనను గెలిపించాలని వరంగల్ పార్లమెంట్ ఓటర్లను కోరారు. వరంగల్ అభివృద్ధికి, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల సంక్షేమం గురించి పాటుపడుతానని అన్నారు. కార్యక్రమంలో బీఎస్పీ వరంగల్ పార్లమెంట్ ఇంచార్జ్ శనిగారపు రాజు, వరంగల్ జిల్లా అధ్యక్షుడు గుండాల మదన్‌కుమార్, వరంగల్ తూర్పు అధ్యక్షుడు జన్ను అనిల్‌కుమార్, స్టేషన్ ఘన్పూర్ నియోజకవర్గ అధ్యక్షుడు జలగం ప్రవీణ్, బీఎస్పీ పార్టీ ముఖ్య నాయకులు వనం మహేందర్, శ్రీకాంత్, లోకేష్ తదితరులు పాల్గొన్నారు.



స్నేహితుని వైద్యం కోసం రూ.38వేల సాయం

నవతెలంగాణ-కేసముద్రం రూరల్

బాల్యంలో కలిసి చదువుకున్న మిత్రుని వైద్యం కోసం స్నేహితులంతా కలిసి సహాయం అందించారు. కేసముద్రం మండలం ఉప్పరపల్లికి చెందిన అన్నెపాక సురేందర్ మెదడు, గొంతు సంబంధించిన అనారోగ్యంతో కరీంనగర్ ప్రైవేటు ఆసుపత్రిలో ఐసీయూలో చికిత్స పొందుతున్నాడు. ఈ క్రమంలో ఇప్పటికే లక్షల రూపాయలు ఖర్చు చేసిన ఆ కుటుంబానికి సహాయం అందించాలనే ఉద్దేశంతో కేసముద్రం స్టేషన్ హైస్కూల్ 1994-95 టెన్త్ బ్యాచ్ విద్యార్థులు రూ.38వేల ఆర్థిక సహాయాన్ని అందించినట్లు ఆ క్లాస్మేట్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు మదూరి దినేష్ తెలిపారు. ఈ సందర్భంగా ఉప్పరపల్లి గ్రామస్తులు రూ.2300 అందించగా మిగతా డబ్బులు క్లాస్మేట్‌లు ఇచ్చినవి ఉన్నట్లు చెప్పారు. ఇలా సేకరించిన డబ్బులను కరీంనగర్‌లో గురువారం సురేందర్ కుటుంబానికి 1994-95 క్లాస్మేట్‌ల తరఫున దూశెట్టి కిషోర్ అందజేశాడు. స్నేహితుని వైద్యం కోసం క్లాస్మేట్ లు చేయూతనివ్వడాన్ని పలువురు అభినందించారు.



ఎంపీగా ఆశీర్వదించి అధిక మెజార్టీతో గెలిపించాలి

బీఆర్‌ఎస్ మహబూబాబాద్ ఎంపీ అభ్యర్థి కవిత

నవతెలంగాణ- దంతాలపల్లి

మహబూబాబాద్ పార్లమెంట్ పరిధిలోని డోర్నకల్ నియోజకవర్గం కుమ్మరి కుంట్ల గ్రామంలో ఉపాధి హామీకూలీలను కలిసి వారి మద్దతు తనకు ఇవ్వాలని గురువారం వారిని వేడుకొన్నారు. ఈ కార్యక్రమంలో భారాస మహబూబాబాద్ పార్లమెంట్ అభ్యర్థి మాలోత్ కవిత మండల పార్టీ అధ్యక్షులు ధర్మారపు వేణు, బారాస నాయకులు ఓలాద్రి మల్లారెడ్డి, బారాస యువజన మండల అధ్యక్షులు వీరబోయిన కిషోర్, కుమ్మరికుంట్ల గ్రామ శాఖ అధ్యక్షులు తండ రాములు, కుమ్మరి కుంట్ల ఎంపీటీసీ దుబాకుల వెంకన్న, బారాస మండల వైస్ ప్రెసిడెంట్ దుబ్బాకుల ఐలయ్య, బారాస సోషల్ మీడియా మండల అధ్యక్షులు చిల్ల రామకిష్ట, బారాస నాయకులు తాటిమల అనంత రాములు, ఉపేందర్, రామ్మూర్తి, వెంకన్న ,నర్సయ్య, తదితరులు పాల్గొన్నారు.



'చిర్రగోని' జ్ఞాపకాలు మరువలేనివి

నవతెలంగాణ-ఇనుగుర్తి

మండలంలోని కోమటిపల్లి గ్రామంలో ఇటీవల మరణించిన మాజీ మార్కెట్ వైస్ చైర్మన్, మాజీ కేసముద్రం మండలాధ్యక్షుడు చిర్రగోని సారయ్య దశదినకర్మ సందర్భంగా కోమటిపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సంతాపం తెలిపి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పలువురు మాట్లాడుతూ కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని సారయ్య సేవలు పార్టీకి చిరకాల స్ఫూర్తిగా నిలుస్తాయని అన్నారు. అనంతరం వారి కుటుంబానికి ఆర్థికసాయం అందజేశారు.కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు కూరెల్లి సతీష్,ఉమ్మడి గ్రామ పార్టీల అధ్యక్షులు రావుల మల్లేశం, బానోత్ వీరు, రామావత్ కీమా, మాజీ సర్పంచులు ఇస్లావత్ బాలు, గుగులోతు భీమా, గోసుల యాకయ్య, ఉమ్మగాని ప్రభాకర్, నిమ్మల వెంకన్న, గుగులోత్ మహేందర్, ఆరెందుల రాజు, కన్నబోయిన వెంకన్న, మల్లామ్ యాకయ్య, మట్టి వెంకన్న ,నునవత్ శ్రీను, శంకర్, ఇస్లావత్ లాలూ, ఇస్లావత్ లచిరామ్ పాల్గొన్నారు.





బీజేపీకి ఓటేస్తే బురదలో వేసినట్టే

మాజీ మంత్రి హరీశ్‌రావు

నవతెలంగాణ-తొర్రూర్ రూరల్

బీజేపీకి రాబోయే ఎంపీ ఎన్నికల్లో ఓటు వేస్తే బురదలో వేసినట్టే అని మాజీ మంత్రి తన్నీరు హరీష్‌రావు అన్నారు. గురువారం మండలంలోని వెలికట్టే శివారు ప్రాంతంలో ఏర్పాటు చేసిన వరంగల్ ఎంపీ ఎన్నికల సన్నాహక సమావేశంలో ఆయన మాట్లాడారు.కాంగ్రెస్, బీజేపీ పార్టీలు దొందు దొందే అని, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి ఆరు గ్యారెంటీలను అమలు చేయలేదని విమర్శించారు. అబద్ధాలతో గద్దెనెక్కి రుణమాఫీ చేయకుండా డిసెంబర్ 9నాడు చేస్తా అని మాట ఇచ్చి నేడు 5నెలలు అయినా రుణమాఫీ చేయక దేవుడు మీద ఓట్లు కేసిఆర్ మీద తిట్లు అని ఎద్దేవా చేశారు. గతంలో రేవంత్ రెడ్డి ఓటుకు నోటు నేడు ఓటుకు ఒట్టు వేస్తూ ఎన్నికల్లో లబ్ధి పొందడానికి ప్రయత్నిస్తున్నారని,రైతులకు ఆగస్టు 15నాడు రుణమాఫీ చేయకుంటే రాజీనామా చేస్తా అని మాట ఇచ్చిన ముఖ్యమంత్రి అరు గ్యారంటీలు పక్కాగా అమలు చేస్తే ప్రజల కోసం రాజీనామా చేయడానికి సిద్ధంగా ఉన్నానని అన్నారు. కాంగ్రెస్ పార్టీ గత అసెంబ్లీ ఎన్నికల్లో మహిళలను మోసం చేసి మహాలక్ష్మి పథకంలో ప్రతి మహిళకు 2500 ఫస్ట్ తారీకు నాడు ఇస్తా అని మోసం చేశాడని వద్దులకు 4,000 పెన్షన్ ఇస్తాను అని మోసం చేసిన రేవంత్ రెడ్డి మాటలను ఎల్ఈడి స్క్రీన్ లపై ప్రదర్శిస్తూ మోసాలను వివరించారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం రైతుల వడ్లను కొనుగోలు చేయకుండా మరియు క్వింటాకు 500 రూపాయల బోనస్ ఇస్తానని మాయమాటలు చెప్పి మోసం చేసి గద్దెనెక్కాడని అన్నారు. పాలకుర్తి నియోజకవర్గంలో ఇద్దరు ఎమ్మెల్యేలు ఉన్నారని అత్తా కోడలు రాజకీయాలు చేస్తూ పాలకుర్తి ప్రజలను తాగునీరు సాగునీరు కు ఇబ్బందులు పెడుతున్నారు అని అన్నారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు మాట్లాడుతూ రాబోయే ఎంపీ ఎలక్షన్లో టీఆర్‌ఎస్ పార్టీ అభ్యర్థి సుధీర్‌కుమార్ అత్యధిక మెజార్టీతో గెలిపించాలని పాలకుర్తి నియోజకవర్గం నుండి 20వేల మెజార్టీ చూపించాలని పాలకుర్తి ప్రజలను కోరారు.ఈ కార్యక్రమంలో మాజీ స్పీకర్ మధుసూదనా చారి ఎంపీ అభ్యర్థి మారుపెల్లి సుధీర్ కుమార్ మాజీ ఎమ్మెల్యే శంకర్ నాయక్ స్టేషన్ ఘన్పూర్ మాజీ ఎమ్మెల్యే తాడికొండ రాజయ్య వరంగల్ తూర్పు మాజీ ఎమ్మెల్యే నన్నపనేని నరేందర్ మాజీ మంత్రి సత్యవతి రాథోడ్ ఎమ్మెల్సీ బసవరాజ్ సారయ్య జెడ్పిటిసి శ్రీనివాస్ ఎంపీపీ అంజయ్య పసుమర్తి సీతారాములు మెట్టు శీను సోమేశ్వరరావు ఐలయ్య కుర్ర శ్రీనివాస్ గౌడ్ పాలకుర్తి నియోజకవర్గం ప్రజలు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

58 మంది అభ్యర్థులు, 89 నామినేషన్లు

నవతెలంగాణ-వరంగల్

వరంగల్ ఎస్సీ పార్లమెంట్ నియోజకవర్గంలో ఏడు సెగ్మెంట్లలో నుండి చివరి రోజు వరకు 58 మంది అభ్యర్థులు,89 మంది నామినేషన్లు వేశారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా కడియం కావ్య టీఆర్‌ఎస్ పార్టీ అభ్యర్థిగా సుధీర్ కుమార్,బీజేపీ అభ్యర్థిగా ఆరూరి రమేష్ తో పాటు స్వతంత్ర అభ్యర్థిగా పల్లి బాబు మోహన్ ఒక సెట్ నామినేషన్ పత్రాలను రిటర్నింగ్ అధికారికి అందజేశారు.స్కృటినైజ్ చేసిన అనంతరం అభ్యర్థులు ఉపసంహరణ చేసుకునే వీలుంటది.వరంగల్ ఎస్సి పార్లమెంట్ స్థానానికి చివరి రోజైన గురువారం స్వతంత్ర అభ్యర్థిగా మోత్కుపల్లి ప్రభాకర్ (1) సెట్ నామినేషన్ పత్రాలను రిట ర్నింగ్ అధికారి, కలెక్టర్ పి. ప్రావీణ్య కు అందజే శారు. వరంగల్ ఎస్సి పార్లమెంట్ స్థానానికి గురువారం స్వతంత్ర అభ్యర్థిగా బర్ల బాబు (1) సెట్ నామినేషన్ పత్రాలను రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ పి. ప్రావీణ్యకు అందజేశారు. వరంగల్ ఎస్సి పార్లమెంట్ నియోజకవర్గ స్థానానికి బీజేపీ అభ్యర్థి గా ఆరూరి రమేష్ రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య కు గురువారం మరో సెట్ (2వ సెట్) నామినేషన్ పత్రాలు అందజేశారు. వరంగల్ ఎస్సి పార్లమెంట్ నియోజకవర్గ స్థానానికి బీఆర్‌ఎస్ అభ్యర్థి మారపల్లి సుధీర్ కుమార్ తరపున రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్యకు గురువారం 4వ సెట్ నామినేషన్ పత్రాలు సమర్పించారు. రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా అభ్యర్థిగా పసుల రవి (1) సెట్ నామినేషన్ పత్రాలను రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ పి ప్రావీణ్యకు అందజేశారు. స్వతంత్ర అభ్యర్థిగా రూప పోలేపాక (1) సెట్ నామినేషన్ పత్రాలను రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ పి. ప్రావీణ్య కు అందజేశారు.కొత్తపల్లి సావిత్రి ఎంసీపీఐ (యూ) రిజిస్టర్డ్ (బట్ అన్ రికగ్నైసడ్) అభ్యర్థి గా 2వ సెట్ నామినేషన్ పత్రాలను రిటర్నింగ్ అధి కారికి అందజేశారు. వరంగల్ ఎస్సి పార్లమెంట్ నియోజకవర్గ స్థానానికి పంజా కల్పన బీఎస్ పీ అభ్యర్థిగా 3వ, 4వ సెట్ల నామినేషన్ పత్రాలను రిటర్నింగ్ అధికారి ప్రావీణ్యకు అందజేశారు.



జాతీయస్థాయి రగ్బీ పోటీల్లో పాల్గొంటున్న సాయిశృతి

నవతెలంగాణ-శాయంపేట

మండల కేంద్రంలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న మోరే సాయిశతి పూణేలో ఈనెల 26 నుండి 30 వరకు జరగనున్న రగ్బీ జాతీయస్థాయి క్రీడలలో పాల్గొంటున్నట్లు పిఈటి, కోచ్ కరిత తెలిపారు. తొర్రూర్ లో జరిగిన రాష్ట్రస్థాయి క్రీడలలో సాయిశతి అత్యుత్తమ ప్రతిభ కనబరచడంతో పూణేలో జరుగనున్న జాతీయ స్థాయి క్రీడా పోటీలకు ఉమ్మడి వరంగల్ జిల్లా నుండి సాయిశతి ఎంపికైనట్లు తెలిపారు. గురువారం కాజీపేట రైల్వే స్టేషన్ లో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా సెక్రెటరీ జ్యోతి జాతీయ స్థాయి పోటీలకు వెళ్తున్న క్రీడాకారులకు క్రీడా దుస్తులను అందజేశారు. రగ్బీ క్రీడల ఉమ్మడి జిల్లాల సెక్రటరీ రవికుమార్ జాతీయస్థాయి క్రీడలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి తెలంగాణ రాష్ట్రానికి మంచి పేరు తేవాలని క్రీడాకారులను అభినందించారు. సాయిశతిని పాఠశాల హెచ్ఎం శ్రీలత, పిఈటి కరిత, ఉపాధ్యాయులు అభినందించారు.

విద్యుద్ఘాతంతో బాలుడు మృతి

నవతెలంగాణ-గణపురం



ప్రమాదవశాత్తు విద్యుద్ఘాతంకు గురై బాలుడు మృతిచెందిన సంఘటన మండలంలోని నగరంపల్లి గ్రామంలో బుధవారం రాత్రి చోటు చేసుకుంది. స్థానిక ఎస్ఐ మచ్చా సాంబమూర్తి కథనం ప్రకారం నగరంపల్లి గ్రామానికి చెందిన భాషబోయిన బాలరాజుయాదవ్ కుమారుడు రాహుల్‌యాదవ్(16) కూలర్ ప్లగ్ వైర్లు ఊడిపోగా విషయం గమనించకుండా కరెంటు బోర్డుకి ప్లగ్గు పెట్టాడు. ఈ క్రమంలో విద్యుద్ఘాతానికి గురయ్యాడు. కుటుంబ సభ్యులు గమనించి రాహుల్‌ను ఆస్పత్రికి తరలించే క్రమంలోనే మృతిచెందాడు. మృతుడి తండ్రి బాలరాజు ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

వడదెబ్బతో వృద్ధురాలు మృతి

నవతెలంగాణ-మొగుళ్ళ పల్లి



వడదెబ్బతో వృద్ధురాలు మృతి చెందిన సంఘటన మండల కేంద్రంలో గురువారం చోటుచేసుకుంది. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాలు ప్రకారం మండల కేంద్రానికి చెందిన గైకోటి రాధాబాయి(75) మండల కేంద్రంలోని పోస్ట్ ఆఫీస్‌కి వెళ్లి వృద్ధాప్య పెన్షన్ తీసుకొని తిరిగి వస్తుండగా వడదెబ్బకు గురైంది. మార్గమధ్యలో మసీదు సమీపంలో కుప్పకూలిపోయింది. స్థానికులు గమనించి కుటుంబ సభ్యులకు, 108 కు సమాచారం అందించారు. 108 సిబ్బంది పరీక్షించి అప్పటికే మృతిచెందినట్లు తెలిపారు.

యూనిఫార్మ్స్ బాధ్యత

స్వయం సహాయక సంఘాలదేనా?

- పునర్ప్రారంభం నాటికి సిద్ధమయ్యేనా ?
- విద్యార్థుల వివరాలు సేకరించిన మహిళా ఐక్య సంఘాలు



నవతెలంగాణ-మల్హర్‌రావు

ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు యూనిఫామ్ లను అందించే బాధ్యతను ప్రభుత్వం స్వయం సహాయక సంఘాలకు అప్పగించింది. పాఠశాలలు ప్రారంభం అయ్యే వరకు విద్యార్థులకు ఏకరూప దుస్తులు అందించేలా విద్యాశాఖ అధికారులు ప్రణాళికలు రూపొందించారు. ప్రతి విద్యార్థికి రెండు జతల యూనిఫార్మ్ అందించాలనే ప్రభుత్వ ఆశయం నెరవేరాలంటే పాఠశాలల పునర్ప్రారంభం నాటికి స్వయం సహాయక సంఘాలకు దుస్తులను సకాలంలో అందించేనా అనే సందేహాలు వ్యక్తమవుతున్నాయి.

మల్హర్‌రావు మండలంలోని 15 గ్రామపంచాయతీల పరిధిలోని 5 జిల్లా పరిషత్, రెండు ప్రాథమికోన్నత,26 ప్రాథమిక, ఒక కస్తూరిబ్బా ఆశ్రమ పాఠశాల,ఒక మోడల్ పాఠశాల మొత్తం 36 పాఠశాలల్లో 1848 మంది విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారు. జూన్ 12న పాఠశాలలు పునర్ ప్రారంభం అవుతాయి. పాటశాలలు ప్రారంభంలోనే ఏకరూప దుస్తులు, పాఠ్యపుస్తకాలు అందించాలని నిర్ణయించారు. దీంతో విద్యార్థులకు చదువులకు ఆటంకాలు కలుగకుండా ఉంటుందని ఉన్నతాధికారులు భావిస్తున్నారు.ఈ ఆర్థిక సంవత్సరం ఈనెల 24 లోపే మహిళ సంఘాలు పాటశాలలను సందర్శించి వివరాలను నమోదు చేసుకోవాలని మహిళ సంఘాలకు ఆదేశాలు అందడంతో పూర్తి వివరాలు సేకరించారు.

ఒక్కొక్క జతకు రూ.50...

విద్యార్థులకు ప్రతియేటా రేండు జతల యూనిపామ్ లను అందిస్తున్నారు. ఒక్కొక్క జతకు రూ.50 చొప్పున, రెండు జతలకు రూ.100 చొప్పున మహిళ సంఘానికి అందిస్తారు. ప్రభుత్వం అందించే కుట్టుకూలి చార్జీలు సరిపోవని గ్రామ ఐక్య సంఘాలు పేర్కొంటున్నాయి.దీంతో కొంతమంది ఆసక్తి చూపడం లేదు. గతేడాది వరకు పాఠశాల విద్యార్థులకు యూనిపామ్ లను అందించే బాధ్యతను హెచ్ఎంలకు అప్పజేప్పేవారు. పాఠశాల విధులతో పాటు ఈ భారం కావడంతో యూనిఫార్మ్ బాధ్యతను గ్రామ ఐక్య సంఘాలకు అప్పగించారు. గతేడాది స్టిచింగ్ చార్జీలు గిట్టుబాటు కాకపోవడంతో సకాలంలో స్టిచింగ్ చేయకపోవడంతో యూనిపామ్ లు అందించడంలో ఆలస్యమైంది. ఈ విద్యాసంవత్సరం ఎలాంటి అవరోధాలు ఉండకుండా అధికారులు చర్యలు తీసుకుంటున్నట్లుగా తెలుస్తోంది.

ఘనంగా ప్రపంచ మలేరియా దినోత్సవం



నవతెలంగాణ-గణపురం

మండలంలోని చెల్బూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గురువారం ప్రపంచ మలేరియా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. వైద్యాధికారి స్వాతి ఆధ్వర్యంలో ర్యాలీ తీశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దోమలు వృద్ధి చెందకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఎక్కడా కూడా వృథా నీరు నిల్వకుండా చూడాలన్నారు. ప్రతి శుక్రవారం డ్రై డే పాటించాలన్నారు. మురుగు కాలువలు, డ్రైనేజీల్లో చెత్తా చెదారం తొలగించాలన్నారు. వర్షాలకు ముందు తర్వాత మురుగు కాలువల్లో పూడికతీత పనులు చేపట్టా లన్నారు. వైద్య సిబ్బంది కృష్ణవేణి, విజయలక్ష్మి, పరమేష్, అనూష, కవిత పాల్గొన్నారు.

అవగాహనా సదస్సు



నవతెలంగాణ-మొగుళ్ళపల్లి

మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారిణి నాగరాణి ఆధ్వర్యంలో ప్రపంచ మలేరియా దినోత్సవం సందర్భంగా గురువారం మలేరియా పట్ల అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారిని మాట్లాడుతూ మలేరియా దోమల వల్ల వస్తుందని దోమలు వృద్ధి చెందకుండా, దోమలు కుట్టకుండా చూసుకోవాలన్నారు. దోమల నివారణకు పరిసరాలలో నీరు నిలువ ఉండే ప్రదేశాలను గుర్తించి వాటిని తొలగించాలని అన్నారు. దోమ తెరలు వాడాలని, నీటినిలువలో ఆయిల్ బాల్స్ వినియోగించాలన్నారు. జ్వరం వస్తే ఆరోగ్య సిబ్బందికి తెలియజేయాలని, లేదంటే ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి రావాలని సూచించారు. అనంతరం గర్భిణులు, బాలింతలు తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించారు. ప్రతి గురువారం అమ్మకోసం కార్యక్రమం ఉంటుందని, అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. డాక్టర్ సంధ్య ఎమ్ఎల్ హెచ్‌పి, సూపర్వైజర్ సునీత,హెల్త్ అసిస్టెంట్ బిక్షపతి, ఏఎన్ఎం శ్రీలత పిహెచ్‌సి సిబ్బంది, ఆశా వర్కర్లు, తదితరులు పాల్గొన్నారు.

అంబట్‌పల్లి వైద్యులు రామారావు ఆధ్వర్యంలో...



నవతెలంగాణ-మహాదేవపూర్

జయశంకర్ భూపాలపల్లి జిల్లా వైద్య ఆరోగ్య అధికారి .డాక్టర్ మధుసూధన్, ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ ఉమాదేవి ఆదేశాల మేరకు అంబట్ పల్లి వైద్యులు రామారావు ఆధ్వర్యంలో గురువారం అన్ని ఆరోగ్య ఉప కేంద్రాలతో పాటుగా అంబట్‌పల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మలేరియా దినినోత్సవ అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. దోమల ద్వారా మలేరియా, డెంగ్యూ, చికున్ గున్యా, మెదడు వాపు, బోధకాలు తదితర వి సంభవిస్తాయన్నారు. ప్రజలు తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. నీటి నిల్వలలో ఆయిల్ బాల్స్ వేయాలన్నారు. ఎలాంటి వ్యాధులు ప్రభలినా స్థానిక ఆరోగ్య సిబ్బందికి తెలియజేసి మొందులు వాడాలన్నారు. డాక్టర్ విజయ్ కుమార్, ఎంఎల్‌హెచ్‌పీ సూపర్‌వైజర్ మాశూక్ అలీ, హెల్త్ అసిస్టెంట్ సత్య నారాయణ, ల్యాబ్ టెక్నిషియన్ సుధాకర్, ఏఎన్ఎంలు, ఆశాలు సుజాత, కనక దుర్గ, శైలజ, లావణ్య, భ్యూల, శ్రీలత, పద్మ, పుష్ప, శ్రీ దేవి, సుజాత, స్వప్న తదితరులు పాల్గొన్నారు.

కాళేశ్వరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో



కాళేశ్వరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గురువారం డాక్టర్ సుస్మిత ఆధ్వర్యంలో మలేరియా అవగాహనా ర్యాలీ నిర్వహించారు. మలేరియా గురించి ప్రజలకు అవగాహన కల్పించి తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించారు. పీహెచ్ ఎన్ నీరజ, సూపర్వైజర్ సమ్ము, స్టాఫ్ నర్స్ కీర్తి, స్వరూప, హెల్త్ అసిస్టెంట్ రాజరమణయ్య ల్యాబ్ టెక్నీషియన్ శ్రీనివాస్, ఏఎన్ఎం రాజ మణి, ఆశ వర్కర్లు శ్రీలత, సుశీల, తిరుపతమ్మ, కాంటిజెంట్ వర్కర్ సయ్యద్ మక్బుల్, తదితరులు పాల్గొన్నారు.

బలరాం నాయక్‌ను ఆదరించాలి : మంత్రి సీతక్క



నవతెలంగాణ - ములుగు

మహబూబాబాద్ పార్లమెంట్ అభ్యర్థి పోరిక బలరాంనాయక్‌ను ఆదరించాలని రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, స్త్రీ-శిశు సంక్షేమశాఖ మంత్రి దనసరి సీతక్క కోరారు. గురువారం ములుగు, వెంకటాపూర్ మండలాల్లోని బండారు పల్లి, ములుగు, వెంకటాపూర్ మండలంలోని నర్సాపూర్, కేశవ పూర్ గ్రామాల్లో ఉపాధి హామీ చేస్తున్న కూలీల దగ్గరకు వెళ్ళి అభ్యర్థించారు. పేదల కోసం పోరాడే రాహుల్‌గాంధీ, బడా వ్యాపారులకు ప్రజా ధనాన్ని దోచిపెట్టే నరేంద్ర మోడీకి మధ్య జరుగుతున్న ఎన్నికలు అన్నారు. లక్షల కోట్ల రూపాయలు పేదల దగ్గర పన్నుల పేరుతో వసూలు చేసి కార్పొరేట్ కంపెనీలకు ధారాదత్తం చేసిన మోడీకి రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలు బుద్ధి చెప్పాలని కోరారు. ప్రజలు, ప్రజాస్వామిక వాదులు, యువకులు విద్యార్థులు అందరూ బలరాం నాయక్‌ని ఆదరించి పార్లమెంట్‌కు పంపాలన్నారు.

దేశంలో ప్రధాని రాహుల్‌గాంధీనే...

దేశ ప్రజలు మోడీ నుండి విముక్తి కోరుకుంటున్నారని, దేశంలో కాంగ్రెస్ రాబోతుందని, రాహుల్‌గాంధీ ప్రధాన మంత్రి కాబోతున్నారని మంత్రి సీతక్క అన్నారు. ములుగు జిల్లా కేంద్రంలోని లీలా గార్డెన్‌లో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్ అధ్యక్షతన గురువారం జరిగిన ములుగు నియోజక వర్గ విస్తృతస్థాయి సమావేశంలో ఆమె మాట్లాడారు. కేంద్రంలో అధికారంలోకి రాలేమని తెలిసిన బీజేపీ ప్రతిపక్ష నాయకులపై కేసులు పెడుతూ జైల్లో పెడుతోందన్నారన్నారు. ప్రస్తుత పరిస్థితులలో దేశంలో ఇందిరమ్మ రాజ్యం రావాలని, కాంగ్రెస్ పార్టీ కులాలకు అతీతంగా సంక్షేమ పథకాలను అమలు చేసిందన్నారు. జీఎస్టీ తీసుకు వచ్చి రూ.54 లక్షల కోట్లను పేదల నుంచి వసూలు చేశారని ఆరోపించారు. ప్రతి సంవత్సరం 2 కోట్ల ఉద్యోగాలు ఇస్తామని చెప్పి ఎన్ని ఇచ్చారో చెప్పాలన్నారు. ప్రధాని మోడీ ఇచ్చిన హామీలు పదేళ్లలో కూడా నెరవేరలేదన్నారు. జన్ ధన్ ఖాతాలో రూ.15 లక్షలు వేశారా ఒక్క సారి ప్రజలు ఆలోచన చెయ్యాలని అన్నారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పోరిక బలరాం నాయక్ గెలుపు కోసం కార్యకర్తలు సైనికుల్లా పని చేయాలన్నారు. బీజేపీ, బీఆర్ఎస్‌లకు ఓటు అడిగే హక్కు లేదన్నారు. బీఆర్ఎస్ 10 ఏండ్ల పాలనలో రాష్ట్రాన్ని లూటీ చేసిందని విమర్శించారు. మహిళలకు వడ్డీ లేని రుణాలతో పాటు రూ.10 లక్షల జీవిత భీమా ఇస్తామన్నారు. మహబూబాబాద్ పార్లమెంట్ అభ్యర్థి మాజీ కేంద్ర మంత్రి పోరిక బలరాం నాయక్‌ని భారీ మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం ములుగు, వెంకటాపూర్, కన్నాయిగూడెం, ఏటూరు నాగారం, మంగపేట మండలాలకు చెందిన బీఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరగా కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్లమెంట్ అభ్యర్థి బలరాంనాయక్, రాష్ట్ర గ్రంధాలయ సంస్థ చైర్మన్ రియాజ్, డాక్టర్ అనిల్, జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పోలింగ్ శాతం పెంచేలా కృషి చేయాలి

- పార్లమెంట్ ఎన్నికల సాధారణ పరిశీలకురాలు స్వాగత్ రణ్వీర్‌చంద్



నవతెలంగాణ-భూపాలపల్లి

పోలింగ్ శాతం పెంచడానికి కృషి చేయాలని వరంగల్ పార్లమెంట్ ఎన్నికల సాధారణ పరిశీలకురాలు బండారి స్వాగత్ రణ్వీర్ చంద్ అన్నారు. గురువారం భూపాలపల్లి మండలంలోని గొర్లవీడు, కమలాపురం, అజాంనగర్‌లలో పోలింగ్ కేంద్రాలను తనిఖీ చేశారు. అనంతరం జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ స్టేడియంలో ఈవీఎంలు భద్రపరిచిన స్ట్రాంగ్ రూమ్‌ను జిల్లా ఎన్నికల అధికారి భవేష్ మిశ్రా, ఎస్పి కిరణ్ ఖరేతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా స్వాగత్ రణ్వీర్‌చంద్ మాట్లాడుతూ... వేసవిని దృష్టిలో ఉంచుకుని పోలింగ్ కేంద్రాల వద్ద టెంట్లు, త్రాగునీరు, విద్యుత్ సౌకర్యం మరుగుదొడ్లు ఉండేలా చర్యలు చేపట్టాలన్నారు. వికలాంగులు, వయోవృద్ధుల కోసం ప్రతి పోలింగ్ కేంద్రంలో ర్యాంపులు, వీల్ చైర్స్ అందుబాటులో ఉంచాలన్నారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల్లో వెబ్ క్యాస్టింగ్, ప్రతి పోలింగ్ కేంద్రంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలన్నారు. స్ట్రాంగ్ రూమ్ వద్ద 24/7 సీఆర్పీఎఫ్ భద్రతా దళాల పటిష్ట నిఘా ఉండాలని అన్నారు. అనంతరం సీసీ కెమెరాలను, విజిటర్స్, సిబ్బంది విధుల రిజిస్టర్ పరిశీలించారు. జిల్లాకు విచ్చేసిన ఆమెకు జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి భవేశ్ మిశ్రా, ఎస్పి కిరణ్ ఖరే పుష్ప గుచ్ఛం అందించి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా భూపాలపల్లి నియోజక వర్గ పరిధి లోక్ సభ ఎన్నికల నిర్వహణకు చేస్తున్న ఏర్పాట్లను జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి భవేశ్ మిశ్రా అబ్జర్వర్‌కు వివరించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, నోడల్ అధికారి సంజీవరావు, ఆర్డిఓ మంగిలాల్, డిఎస్పీ సంపత్ రావు తదితరులు పాల్గొన్నారు.

ఆయిల్‌పామ్ తోటలను సంరక్షించుకోవాలి

- రాష్ట్ర ఉద్యానశాఖ సంచాలకులు కె అశోక్ రెడ్డి



నవతెలంగాణ-భూపాలపల్లి

వేసవిలో ఆయిల్‌పామ్ తోటలను కాపాడుకోవడానికి తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఉద్యాన శాఖ రాష్ట్ర సంచాలకులు కె అశోక్‌రెడ్డి అన్నారు. గురువారం వరంగల్ జిల్లా ఉద్యాన అధికారి కార్యాలయం నుండి వేసవిలో పామాయిల్ మొక్కల సంరక్షణకు చేపట్టాల్సిన చర్యలపై అన్ని జిల్లాల ఉద్యానశాఖ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఐడిఓసి కార్యాలయం నుండి జిల్లా ఉద్యాన అధికారి సంజీవరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒకటి నుండి మూడు సంవత్సరాల ఆయిల్ ఫామ్ తోటలలో మొక్కకు మూడు అడుగుల దూరంలో జనుము లేదా జీలుగు మొదలగు పచ్చిరొట్టను చెట్టు మొదట్లో విత్తేందుకు రైతులకు అవగాహన కల్పించాలని అన్నారు. రైతులందురు విధిగా ప్రతి మొక్కకు గంటకు 8 లిటర్ల సామర్థ్యం గల రెండు డ్రిప్పర్లను అమర్చుకొని 2 నుండి 3 గంటలు నీరు అందివ్వాలన్నారు. ఏప్రిల్, మే లో మొక్క ఫాదుల్లో తడి ఆరనివ్వకుండా చూసుకోవాలని కాతకు రాని తోటల్లో నీటి ఎద్దడి వల్ల మొక్క పెరుగుదల తగ్గినా కాని చనిపోయే ఆస్కారం తక్కువగా ఉంటుందని అన్నారు. భూగార్భ జల మట్టం తగ్గడం వల్ల ఆయిల్ పామ్ మొక్కలకు నష్టం జరగదని, దిగుబడి రాదని ఎలాంటి అపోహలకు లోను కాకూడదని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉద్యాన శాఖ అధికారులు రమేష్, సునీల్ కుమార్, ఆయిల్ పామ్ కంపెని నర్సరీ ఇంచార్జీ గవాస్కర్, అరవింద్ , శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు

తాగునీటి ఎద్దడి నివారణకు ప్రత్యేక చర్యలు : జిల్లా కలెక్టర్



నవతెలంగాణ-భూపాలపల్లి

తాగునీటి ఎద్దడి నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ బవేష్ మిశ్రా అన్నారు. గురువారం భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధి వెలిశాలపల్లి గ్రామంలో రెండు పడక గదుల ఇండ్లను పంచాయతీరాజ్ ఇంజినీరింగ్, మున్సిపల్ అధికారులతో కలిసి పరిశీలించారు. కాలనీలో ఏర్పాటు చేసిన మంచినీటి సంపును పరిశీలించి సంపు నిలువ నీటి సామర్ధ్యాన్ని సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం కాలనీలోని 15వ బ్లాక్ నాలుగవ అంతస్తు బిల్డింగ్ ఎక్కి నీటి సరఫరాకు ఏర్పాటు చేసిన ట్యాంక్‌లను పరిశీలించారు. అనంతరం కాలనీ ప్రజలతో ముఖాముఖి అయి మాట్లాడారు. రెండు పడక గదుల ఇండ్ల లబ్దిదారులు వారికి కేటాయించిన ఇళ్లను అమ్మితే చర్యలు తీసుకుంటామని అన్నారు. సగటున ఒక కుటుంబం అద్దె ఇంట్లో ఉంటే కనీసం రూ.2 వేల నుండి రూ.3 వేలు అద్దె చెల్లించాల్సి వస్తుందని, సంవత్సరానికి దాదాపు రూ.30 వేలు అవుతుందని అన్నారు. అద్దె కట్టలేని నిరు పేదలను గుర్తించి డబుల్ బెడ్ రూం ఇళ్లను కేటాయించామన్నారు. కాలనీలో ఏర్పాటు చేసుకున్న సొసైటీ కమిటీ ఎవరైనా లబ్ది దారులు ఇళ్ళు అమ్మిన లేదా వేరే వారికి కిరాయి ఇచ్చినా మునిసిపల్ అధికారులకు తెలియచేయాలన్నారు. కాలనీలో ఏదేని సమస్య వస్తే చర్యలు చేపట్టాలన్నారు. ప్లంబర్, వాటర్ మెన్ ఇతరత్రా అవసరాల రీత్యా నగదు అవసరం అవుతుందని, లబ్దిదారులు ప్రతి నెలా కాలనీ నిర్వహణకు కొంత నగదు జమ చేసుకోవాలని తెలిపారు.

ఈ సందర్భంగా కాలనీ వాసులు డ్రైనేజితో పాటు కాలనీ చుట్టూ ప్రహరి నిర్మించాలని, కాలనీకి సరిపడా విద్యుత్ సరఫరాకు ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేయాలని కోరారు. కలెక్టర్ స్పందించి విడతల వారీగా సౌకర్యాలు కల్పిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ డీఈ వెంకటేశ్వర్లు, మునిసిపల్ కమిషనర్ రాజేశ్వర్, ఏఈ రోజా, డబుల్ బెడ్‌రూమ్ ఇండ్ల అధ్యక్షులు మేర సురేష్, సభ్యులు బుక్క శీను, కంకణాల మధు, ముక్కెర రమేష్, ఫయాజ్, జాఫర్స్, సుమలత, సంధ్య, కమల, కృష్ణ, సత్యన్న, రామ్‌కుమార్, రహీం యాకూబ్, నిరంజన్, దశరథం, రాంబాబు, కాలనీవాసులు, తదితరులు పాల్గొన్నారు.

వ్యవసాయ అధికారులు అందుబాటులో ఉండాలి : జిల్లా కలెక్టర్



నవతెలంగాణ - ములుగు

రైతులకు వ్యవసాయ అధికారులు అందుబాటులో ఉండాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆదేశించారు. గురువారం కలెక్టర్ సమావేశ మందిరంలో జిల్లా వ్యవసాయ అధికారి జయచంద్రతో కలిసి వ్యవసాయ రంగంపై వ్యవసాయ విస్తీర్ణ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. వ్యవసాయం లో రైతులకు వచ్చే సమస్యలను పరిష్కరించాలని, సమస్య తీవ్రతను బట్టి ఉన్నత అధికారుల దృష్టికి తీసుకురావాలని అన్నారు. క్లస్టర్‌ల వారీగా వ్యవసాయ అధికారులు స్థానిక ఫర్టిలైజర్ దుకాణాలలో ఉండే స్టాక్‌పై దృష్టి పెట్టాలని అన్నారు. షాప్ యజమానులు మందులు కొనుగోలు చేసిన రైతులకు రశీదు ఇవ్వాలని తెలిపారు. పీఎం కిసాన్ ఈకేవైసీలో సమస్యలు రాకుండా చూడాలని అన్నారు. రైతుల భూముల స్వర్వే నంబర్ ఆధారంగా పంటల వారిగా క్రాప్ బుకింగ్ చేయాలని తెలిపారు. వ్యవసాయ అధికారులను ఈపాస్ ఏఈ ఓ లాగిన్ గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం రామచంద్రపురం గ్రామంలోని దుబాసి చంద్రమౌళి ఫర్టిలైజర్ షాప్‌ను సందర్శించి స్టాక్ వివరాలు, రశీదులు పరిశీలించారు. ఈపాస్ యంత్రాల పనితీరు, తదితర వివరాలను షాప్ యజమానిని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ములుగు ఏడి కే శ్రీపాల్, ఏటూరునాగారం ఏడీ ఎన్ శ్రీధర్, స్థానిక వ్యవసాయ అధికారి సంతోష్, వ్యవసాయ విస్తీర్ణ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

కవితను ఎంపీగా ఆదరిద్దాం..

మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు



నవతెలంగాణ-ఏటూరునాగారం ఐటిడిఏ

రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ మహబూబాబాద్ అభ్యర్థి మాలోతు కవితను అత్యధిక మెజార్టీతో ఎంపీగా ఆదరిద్దామని పినపాక మాజీ ఎమ్మెల్యే రేగ కాంతారావు పిలుపునిచ్చారు. గురువారం మండల కేంద్రంలోని బీఆర్ ఫంక్షన్ హాల్‌లో జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. బీఆర్ఎస్ ప్రభుత్వంతోనే ప్రజలను న్యాయం జరిగిందన్నారు. కాంగ్రెస్ పాలన అసమర్థ పాలన అని, గొప్పలు చెప్పుకొని పబ్బం గడుపుతుందన్నారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు కవిత గెలుపు కోసం శ్రమించాలన్నారు. అన్ని వర్గాల ప్రజలను సమన్వయం చేసుకొని ముందుకు పోవాలన్నారు. కార్యక్రమంలో జెడ్పీ చైర్మన్ బడే నాగజ్యోతి, మండల అధ్యక్షుడు గడదాసు సునీల్‌కుమార్, నాయకులు కూనూరు మహేష్, తుమ్మ మల్లారెడ్డి, మాదరి రామయ్య, రాంబాబు, నారాయణ, బట్టు రమేష్, కొండాయి చిన్న, నాగరాజు, చంద్రబాబు పాల్గొన్నారు.

ఊడిపోయిన ట్రాక్టర్ ట్రాలీ టైర్

కూలీలకు గాయాలు, ఎంజీఎంకు ఇద్దరి తరలింపు

నవతెలంగాణ-ఏటూరునాగారం ఐటిడిఏ

మండలంలోని శివాపురం పంచాయతీ పరిధి గోగుపల్లి గ్రామానికి చెందిన ఉపాధి కూలీలు అడవిలో గోతులు తీసేందుకు గురువారం ట్రాక్టర్ ట్రాలీలో బయలు దేరారు. కొద్ది దూరం వెళ్లాక ట్రాక్టర్ ట్రాలీకి ఉన్న టైర్ ఊడిపోయింది. దీంతో ట్రాలీలో ఉన్న కూలీలు ఒకరిపై ఒకరు మీదపడడంతో తీగల పద్మకు చేయి విరిగిపోగా కారం లక్ష్మీకి చాతిలో ఎముక విరిగి తీవ్ర గాయాలు అయ్యాయి. వీరితోపాటు మరి కొంత మందికి స్వల్ప గాయాలు కావడంతో ఏటూరునాగారం సామాజిక ఆస్పత్రికి తరలించారు. ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న ఇరువురి పరిస్థితి విషమంగా ఉండడంతో వరంగల్ ఎంజీఎంకు తరలించినట్లు ఉపాధి హామీ ఏపీఓ చరణ్ తెలిపారు. విషయంతెలుసుకొన్న ఎంపీడీఓ కుమార్, ఏపీఓ చరణ్ ఆస్పత్రికి చేరుకొని వారిని పరామర్శించారు. గాయపడిన వారు చికిత్స పొందిన బిల్లులు అందజేస్తే ఈజీఎస్ నుంచి రీయింబర్స్మెంట్ కింద డబ్బులు చెల్లిస్తామని తెలిపారు.

అంగన్‌వాడీ కేంద్రాల్లో వార్షికోత్సవం



నవతెలంగాణ-మహాదేవపూర్

మండలంలోని ఐసీడీఎస్ పరిధి మహాదేవపూర్ సెక్టార్, సూరారం సెక్టార్‌ల సీడీపీఓ రాధిక ఆదేశాల మేరకు మహాదేవపూర్-5వ, బెగులూరు-3వ అంగన్‌వాడీ కేంద్రాల్లో గురువారం సూపర్‌వైజర్లు, అంగన్‌వాడీ టీచర్లు నాగరాణి, రమాదేవి ఆధ్వర్యంలో ఘనంగా వార్షికోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగ వారు మాట్లాడుతూ మూడు నుండి ఆరు సంవత్సరాల లోపు పిల్లలకు, తల్లిదండ్రులకు అభివృద్ధి సూచిక కార్డులను అందజేసి అవగాహన కల్పించారు. అనతరం ప్రీస్కూల్ మెటీరియల్స్‌ను ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్స్ సత్యవాణి, నాగలక్ష్మి, సుజాత, సరస్వతి, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రంలో గ్రాడ్యుయేషన్ డే



నవతెలంగాణ-గణపురం

మండలం లోని మాధవరావు పల్లి అంగన్‌వాడీ కేంద్రంలో గురువారం ఘనంగా గ్రాడ్యుయేషన్ డే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీ కేంద్రాలో విద్యార్థులకు ధ్రువపత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్ ఆకుల దివ్య, ఆశ వర్కర్ ఎస్ మమతతోపాటు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ఖమ్మంపల్లి బ్రిడ్జిపై పగుళ్లు ప్రారంభం ?

నవతెలంగాణ-మల్హర్‌రావు



మంథని నియోజకవర్గంలో గత ప్రభుత్వంలో ప్రతిష్టాత్మకంగా నిర్మాణం చేపట్టిన బ్రిడ్జిల నిర్మాణాలు ఆరంభం సూరత్వమేనా అన్నట్లుగా మారుతున్నాయి.ఇందుకు సాక్షాత్తు నిదర్శనమే రూ.లక్ష కోట్లతో నిర్మాణం చేసిన కాళేశ్వరం మెడిగడ్డ ప్రాజెక్టు పిల్లర్లు భారీగా పగుళ్లు తెలి మొన్న దేశవ్యాప్తంగా సంచలనాత్మకంగా మారింది. ఆ సంఘటన మరువకముందే ఇటీవల టేకుమట్ల మండలంలోని గర్మిళపల్లి, ముత్తారం మండలంలోని ఓడేడ్ మానేరుపై కోట్ల రూపాయలతో నిర్మాణ పనుల్లో కొనసాగుతున్న వంతెన గాలిదుమారంతో కుప్పకూలి రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం సృష్టించిన విషయం తెలిసిందే. ఈ రెండు సంఘటనల నేపథ్యంలో ఇటీవల రూ.50 కోట్లతో నిర్మాణం చేపట్టి రాకపోకలు కొనసాగుతున్న మండల కేంద్రమైన తాడిచెర్ల, ఖమ్మంపల్లి బ్రిడ్జిపై పగుళ్లు తెలి ఇనుప రాడ్లు సైతం బయటపడ్డాయి.గత ప్రభుత్వం బ్రిడ్జిలు పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించకపోవడంతోనే వరుస సంఘటనలు సంభవిస్తున్నాయని పలువురు విమర్శిస్తున్నారు.ఇప్పటికైనా అధికారులు బ్రిడ్జిలపై దృష్టి సారించాలని ప్రజలు కోరుతున్నారు.

900 లీటర్ల బెల్లం పానకం ధ్వంసం

నవతెలంగాణ-ఏటూరునాగారం ఐటీడీఏ

ఏటూరునాగారం ఎక్సైజ్ స్టేషన్ పరిధి కమలాపురం, మల్యాల, తిమ్మంపేటలో గురువారం ఏటూరునాగారం ఎక్సైజ్, ములుగు ఎక్సైజ్ స్టేషన్ సిబ్బంది, డిస్టిక్ టాస్క్‌ఫోర్స్ సిబ్బంది సంయుక్తంగా నాటు సార(గుడుంబా) స్థావరాలపై దాడులు నిర్వహించినట్లు ఏటూరునాగారం ఎక్సైజ్ సీఐ రామకృష్ణ తెలిపారు. ఈ దాడుల్లో 25 లీటర్ల నాటు సార(గుడుంబా), 20 కిలోల బెల్లం, పది కిలోల పటిక, 900ల లీటర్లు బెల్లం పానకాన్ని ధ్వంసం చేశామన్నారు. మూడు ప్రాంతాల్లో దాడుల చేసి ఆరుగురు వ్యక్తులు భూక్య సాలమ్మ, భూక్య శాంత, ధారవత్ రాధ, గుగులోతు భూమిక, భూక్య నాగేశ్వర్‌రావు, బొల్ల సురేష్(బెల్లంవ్యాపారి)పై కేసులు నమోదు చేశామన్నారు. ములుగు సీఐ సుధీర్‌కుమార్, సిబ్బంది, కానిస్టేబుల్స్ పాల్గొన్నారు.

బీజేపీ, బీఆర్ఎస్‌కు గుణపాఠం చెప్పాలి

మహాదేవపూర్

వర్గీకరణ కాంగ్రెస్ తోనే సాధ్య అని, పది సంవత్సరాలు వర్గీకరణకు తూట్లు పొడిచిన బి ఆర్ఎస్, బీజేపీల దొంగ నాటకాలకు ఓటుతో సమాధానం చెప్పాలని కాంగ్రెస్ నా యకులు అన్నారు. మహాదేవపూర్ మండల కేంద్రంలో పార్టీ కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడారు. అసెంబ్లీ ఎన్నికల ముందు తెలంగాణ లో బీజేపీ సభ పెట్టి వర్గీకరణ కి మద్దతు తెలిపారు కమిటీ వేస్తాం అని కాలయాపన చేసారన్నారు. ఇప్పటి వరకు కమిటీ కూడా వేయలేదన్నారు. బీజేపీని, బీఆర్ఎస్‌ను మాదిగలు నమ్మరని అన్నారు. కొంతమంది చిల్లర విమర్శలు చేసినా మాదిగలు అంత కాంగ్రెస్ పార్టీతోనే ఉన్నారన్నారు. అధికారం ఉన్నప్పుడు మాదిగలను పట్టించుకోని బీఆర్ఎస్ నాయకులు అధికారం పోగానే మాదిగలపై మొసలి కన్నీరు కారుస్తున్నారని ఎద్దేవా చేశారు. ఈ కార్యక్రమములో జిల్లా ఉపాధ్యక్షులు, ఎంపిటిసి దుర్గయ్య, మండల ఎస్‌సి సెల్ ఉపాధ్యక్షులు డాక్టర్ శంకర్, మద్దుల పల్లి మాజీ సర్పంచ్ సునీతసురేందర్ పాల్గొన్నారు.

విద్యుత్ తీగలు అమరస్తే కఠిన చర్యలు

కాటారం డీఎస్పీ రామ్మోహన్ రెడ్డి

నవతెలంగాణ-మహాదేవపూర్



అటవీ జంతువులకు విద్యుత్ తీగలు అమరస్తే కఠిన చర్యలు తీసుకుంటా మని కాటారం డీఎస్పీ రామ్మోహన్ రెడ్డి హెచ్చరిం చారు. కాటారం సబ్ డివిజన్ పరిధిలోని అటవీ ప్రాంతంలో ఈ మధ్యకాలంలో విచ్చల విడిగా వన్యప్రాణులకు ఉచ్చులు, కరెంటు ట్రాప్స్ అమరుస్తూ వన్య ప్రాణులను బలి తీసుకుంటున్న మాఫియాను నివారించేందుకు ఫారెస్ట్ డిపార్ట్మెంట్ , ఎలక్ట్రిసిటీ డిపార్ట్మెంట్ , పోలీస్ డిపార్ట్మెంట్ లతో కలసి సమన్వయంతో చర్యలు చేపట్టాలని కోరారు. అందుకు గ్రామాలలో ప్రజలకు అవగాహన కార్యక్రమాలను నిర్వహించాలని అదేవిధంగా వన్యప్రాణుల మాంసపు మాఫియాను గుర్తించి వారిపైన కఠినమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఫారెస్ట్, పోలీస్, ఎలక్ట్రిసిటీ డిపార్ట్మెంట్ల యొక్క కలయికలో ఒక వాట్సాప్ గ్రూప్ ఏర్పాటు చేసి దానిలో ఎప్పటికప్పుడు వన్యప్రాణులకు ఉచ్చు వేసే మాఫియాకు సంబంధించిన సమాచారాన్ని తెలియజేసుకుంటూ చర్యలు తీసుకోవాలన్నారు. పంట పొలాలలో గాని ఉచ్చులు, కరెంట్ ట్రాప్స్ వేయడం వల్ల ఆవులు, గేదేలు వంటి పశువులు ఇతర జంతువులు, రైతులు, రైతు కూలీలు కూడా ప్రమాదాల బారిన పడి మరణిస్తున్నారన్నారు. వన్యప్రాణుల వేటగాళ్లను గుర్తించి వారికి కౌన్సిలింగ్ నిర్వహిస్తూ, బైండ్ ఓవర్ చేస్తూ జైలుకి పంపిస్తామని అన్నారు. అవసరమైతే పీడీ ఆక్ట్ ప్రయోగించుతామని అన్నారు. మహాదేవపూర్ సీఐ బీ రాజేశ్వరరావు, కొయ్యూరు, కాటారం అటవీ శాఖ రెంజర్లు ఎస్ కిరణ్ కుమార్, కాటారం ఎస్ఐలు ఎం అభినవ్, హరి శేఖర్, కొయ్యూరు ఎస్ ఐ నరేష్, అడవిముత్తారం ఎస్ఐ మహేందర్ కుమార్, కాళేశ్వరం ఎస్ఐ భవాని సేన్, పలిమెల ఎస్ఐ తమాషా రెడ్డి, లైన్ ఇన్స్పెక్టర్ కిరణ్ రాజు, కాటారం సబ్ డివిజన్ పరిధి ఫారెస్ట్ డీఆర్‌వోలు, ఎఫ్ఎస్‌ఓలు, ఎఫ్‌బీఓలు, పాల్గొన్నారు.

మహాదేవపూర్ : మహాదేవపూర్ మండలం కాళేశ్వరం ఎస్సై భవాని సేన్ మాట్లాడారు. అటవీ ప్రాంతంలో వన్యప్రాణులకు విద్యుత్ తీగలు అమర్చే కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. రాత్రి వేళలో అటవీ ప్రాంతంలో వన్య ప్రాణుల కోసం విద్యుత్ తీగలు అమర్చి ప్రాణాలు పోయిన సంఘటనలు ఉన్నాయని అన్నారు. ఎవరైనా అటవీ ప్రాంతంలో విద్యుత్ తీగల అమరిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. ఇప్పటికే చంద్రుపల్లి గ్రామంలో ఇద్దరినీ అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు పేర్కొన్నారు.

ప్రభుత్వ కళాశాలల్లోనే నాణ్యమైన విద్య

నవతెలంగాణ-మంగపేట



ప్రభుత్వ కళాశాలల్లోనే నాణ్యమైన విద్య లభిస్తుందని ఎస్సై గోదరి రవికుమార్ అన్నారు. ఇంటర్ ఫలితాల్లో సత్తాచాటి జిల్లా టాపర్లుగా నిలిచిన మండల కేంద్రంలోని ఎక్కటి సరోజని శేషారెడ్డి ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులను, అధ్యాపకులకు గురువారం జ్వాలా యూత్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమం చేపట్టారు. ఎస్సై రవికుమార్ హాజరై ఉత్తమ ఫలితాలు సాధించిన కళాశాల విద్యార్థులకు మెమోం టోలు, ప్రశంసా పత్రాలు అందజేశారు. కళాశాల ప్రధానాచార్యుడు గూళ్ల వెంకటయ్యను అధ్యాపక బందాన్ని జ్వాలాయూత్ చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కోడెల నరేష్, రాకేష్‌లు శాలువాలతో సత్కరించారు. ఈ సందర్భంగా ఎస్సై ఉద్దేశించి మాట్లాడారు. కార్పొరేట్ కళాశాలల్లో ఉండే హంగులు ప్రభుత్వ కళాశాలల్లో ఉండకపోయినా ఉత్త మమైన విద్య ఉంటుందన్నారు. విద్యార్థులు గొప్ప ఆశయాలతో ఉన్నతంగా ఎదగాలని కోరారు. ఈ కార్యక్రమంలో జ్వాల ట్రస్ట్ సభ్యులు సయ్యద్ బాబా, బండపల్లి రవి, ఆత్మకూరి సతీష్, గగ్గూరి మహేష్, ఇంతియాజ్,రోహిత్, రామ్మోహన్ రావు, అధ్యాపకులు మండల సంతోష్ కుమార్, పాగి అనిల్ కుమార్, శ్రీనివాస్ విద్యార్థులు పాల్గొన్నారు.

సైబర్ నేరాల పట్ల అవగాహన అవసరం

తాడ్వాయి ఎస్సై శ్రీకాంత్ రెడ్డి

నవతెలంగాణ - తాడ్వాయి



సైబర్ నేరాల పట్ల ప్రజలు, విద్యార్థులు, యువత పూర్తిగ అవగాహన కలిగి ఉండి తగు జాగ్రత్తలు తీసుకోవాలని తాడ్వాయి ఎస్సై ననిగంటి శ్రీకాంత్ రెడ్డి అన్నారు. గురువారం మండలంలోని గుత్తి కోయిల కు సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా తాడ్వాయి ఎస్సై శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ ప్రజలు తమ వ్యక్తిగత బ్యాంకింగ్ వివరాలు అపరిచితులతో పంచుకోవద్దని సూచించారు. ఫోన్లలో ఓటీపీ, ఓ ఎల్ ఎక్స్, పేటీఎం, గూగుల్ పే, ఫోన్ పే, కేవైసీలను అప్డేట్ చేయమని వచ్చే మెసేజ్‌లకు స్పందించ కూడదన్నారు. సైబర్ నేరాల గురైనప్పుడు 1930 టోల్ ఫ్రీ నెంబర్ కు డయల్ చేయాలన్నారు. సైబర్ క్రైమ్ గురైన వెంటనే ఫిర్యాదు చేస్తే డబ్బులు రికవరీ చేసే అవకాశం ఉంటుందని తెలిపారు. సైబర్ నేరగాళ్లు రోజుకో రీతిలో ప్రజలను మోసం చేసి డబ్బులు కాజేస్తున్నారన్నారు. ఆన్లైన్ ద్వారా లావాదేవీలు నడిపేవారు కొత్త వ్యక్తుల మాటలను నమ్మరాదని, తెలియని మెసేజ్లు పై క్లిక్ చేయరాదని తెలిపారు. సైబర్ నేరగాళ్లు మాయ మాటలు చెబుతూ బహుమతులు వచ్చాయని లాటరీ తగిలిందని, లోన్లు ఇస్తామని, ఇతరత్రా ఆశ చూపి ఆన్లైన్ ద్వారా డబ్బులు ఎరవేస్తారని అటువంటి వ్యక్తులు పంపే మెసేజ్లకు స్పందించరాదని తెలిపారు. గుర్తుతెలియని వ్యక్తులు ఎవరైనా వస్తే ఆశ్రమం కలిగించవద్దని, వారెవరైనా ఆశ్రయిస్తే దగ్గరలోని పోలీస్ స్టేషన్‌కు సమాచారం ఇవ్వాలన్నారు. తాడ్వాయి పోలీసులు ఆర్మీ రమేష్, పూజారి రమేష్, జాజ సాంబయ్య, తాడ్వాయి పోలీసులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

నవతెలంగాణ-మహదేవపూర్

మహదేవపూర్ మండలంలోని పెద్దంపేట సబ్‌స్టేషన్ పరిది అంబట్ పల్లి, పెద్దంపెట్ పరిధిలో నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పాడుతుందని విద్యుత్తు ఎఇ శ్రీకాంత్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. 33కేవీ లైను మరమ్మత్తుల దృష్ట్యా ఉదయం 8గంటల నుండి మధ్యాహ్నం 1గంట వరకు విద్యుత్ అంతరాయం ఉంటుందన్నారు. విద్యుత్ వినియోగదారులు గమనించి సహకరించాలని కోరారు.

కాంగ్రెస్‌లో చేరిన గౌతం

నవతెలంగాణ-మంగపేట

మండలంలోని కమలాపురంకు చెందిన బీఆర్ఎస్ యూత్ నాయకుడు బట్టార్ శెట్టి గౌతం కుమార్ గురువారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. ములుగు జిల్లా కేంద్రంలోని లీలా గార్డెన్ లో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్ అధ్యక్షతన గురువారం జరిగిన కాంగ్రెస్ పార్టీ ములుగు నియోజక వర్గ విస్తత స్థాయి సమావేశంలో రాష్ట్ర పంచాయితీ రాజ్, గ్రామీణాభివద్ధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ దనసరి అనసూయ సీతక్క కాంగ్రెస్ పార్టీలో చేరిన బట్టార్ శెట్టి గౌతం కుమార్ కు కాంగ్రెస్ పార్టీ కండవా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు.

మలేరియాను నిర్మూలిద్దాం : డీఎంహెచ్ఓ

నవతెలంగాణ - ములుగు



మలేరియా వ్యాధిని సమాజం నుండి నిర్మూలిద్దమని డీఎంహెచ్ఓ అప్పయ్య పిలుపునిచ్చారు. ప్రపంచ మలేరియా దినోత్సవం పురస్కరించుకొని, ములుగు మండలంలోని మల్లంపల్లి గ్రామం వారాంతపు సంత లో వైద్య సిబ్బందిచే మలేరియా పై అవగాహన ర్యాలీ గురువారం నిర్వహించారు. అప్పయ్య జెండా ఊపి ప్రారంభించారు. మలేరియా నిర్మూళనకు ప్రతి ఒక్కరు పాటుపడాలన్నారు. "మరింత సమానమైన ప్రపంచం కోసం మలేరియా పై పోరాటాన్ని వేగవంతం చేద్దాం" అనే నినాదంతో ముందుకు సాగుతున్నామన్నారు. జ్వరం ,చలి, వణుకుతో కూడిన తీవ్రమైన జ్వరం, తలనొప్పి, రోజు విడిచి రోజు జ్వరం రావడం చెమటలు పట్టి జ్వరం తగ్గిపోవడం లాంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్యులను సంప్రదించాలని సూచించారు.దోమల నివారణకు ఇంటి చుట్టుపక్కల ప్రాంతాల్లో నీరు నిల్వ లేకుండా చూడాలని, నిల్వ ఉన్న నీటిలో కిరసనాయిల్ లేదా వాడిన ఆయిల్ గాని చల్లాలని అన్నారు. ప్రతి శుక్రవారం డ్రైడే పాటించాలన్నారు. వృథా నీరు నిల్వ ఉండకుండా చూడాలన్నారు. వ్యక్తిగత రక్షణకు దోమతెరలు కాయల్స్ వాడాలని, శరీరాన్ని పూర్తిగా కప్పించే దుస్తులు ధరించాలని అన్నారు. 2030 నాటికి మలేరియా నిర్మూలనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం రాయని గూడెం వైద్యాధికారులు ప్రసాద్ , రంజిత్, శ్రావణ్, అసిస్టెంట్ మలేరియా ఆఫీసర్ దుర్గారావు,జిల్లా మాస్ మీడియా ఆఫీసర్ తిరుపతయ్య,కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ సంపత్ రావు, సంపత్ ,భాస్కర్ హెల్త్ ఎడ్యుకేటర్లు, స్థానిక వైద్య ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

ప్రమాదంలో కాంగ్రెస్ నాయకుడు మృతి

నవతెలంగాణ-మహాదేవపూర్

మహాదేవపూర్ మండలం ఎడపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకుడు కుమ్మరి సమ్మయ్య (45) రోడ్డు ప్రమాదంలో బుధవారం రాత్రి మృతి చెందారు. కాటారం మండలంలోని ఒక వివాహ మహోత్సవానికి హాజరై కుమ్మరి సమ్మయ్య మరియు అతని సహచరుడు ఇరువురు తిరిగి ఎడపల్లి గ్రామానికి తిరిగి వస్తుండగా మహాదేవపూర్ శివారులోఅయ్యప్ప దేవాలయంలో బ్రిడ్జి వద్ద అయ్యప్ప టెంపుల్ వద్ద ఆగి ఉన్న ట్రాక్టర్ ను ఢీకొట్టాడు. ఈఘటనలో సమ్మయ్య అక్కడికక్కడే మృతిచెందారు. కర్ణ స్వామి తీవ్ర గాయాల పాలవటంతో హుటాహుటిన ఎంజీఎంకు తరలించారు. కర్నే స్వామి పరిస్థితి కూడా ఆందోళనకరంగా ఉన్నట్లు తెలుస్తుంది. సంఘటన గురించి తెలియడంతో ఎడపల్లి, కుదురుపల్లి గ్రామస్తులందరూ మతదేహాన్ని చూడడానికి పెద్ద ఎత్తున మహాదేవపూర్ ఆస్పత్రికి చేరుకున్నారు. పోలీసులు సంఘటన స్థలాన్ని పరిశీలించి హీత దేహాన్ని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. వాహనాలను స్వాధీనం చేసుకున్న పోలీసులు కేసును దర్యాప్తు చేస్తున్నారు. వాహన దారులు రేడియం స్టిక్కర్లను, ఇతర ట్రాఫిక్ జాగ్రత్తలు పాటించకపోవడం పట్ల ప్రజలు నిరసన వ్యక్తం చేస్తున్నారు. గురువారం పోస్టుమార్టం అనంతరంఎడపల్లి గ్రామంలో దహన సంస్కారాలు చేశారు.

గ్యారంటీ పథకాలు అమలు చేస్తే రాజకీయ సన్యాసానికి సిద్ధమా

నవతెలంగాణ-మహాదేవపూర్



కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు ఆరోగ్యానికి పథకాలు అమలు చేస్తే పుట్ట మధు రాజకీయ సన్యాసానికి సిద్ధమా అంటూ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కోట రాజాబాబు, పిఏసిఎస్ చైర్మన్ చల్ల తిరుపతి రెడ్డి, ఎంపీటీసీ మంచినీళ్ళ దుర్గయ్య, కాంగ్రెస్ నాయకుడు గుడాల శ్రీనివాస్ ప్రశ్నించారు. గురువారం మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ ఇంటి వద్ద ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావే శంలో వారు మాట్లాడారు. గత రాత్రి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సభలో పెద్దపల్లి జడ్పీ చైర్మన్ పుట్ట మధు పెద్ద పెళ్లి పార్లమెంట్ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ మంత్రిడి శ్రీధర్ బాబుపై లేనిపోని ఆరోపణలు చేయడం సరికాదని అన్నారు. ప్రజలు గమనిస్తున్నారని మాట్లాడే విధానాన్ని బట్టి ఇప్పటికే ప్రజలు కేసీఆర్ ను, పుట్ట మధును తిరస్కరించారని అన్నారు. రాబోయే రోజుల్లో టిఆర్ఎస్ పార్టీ ఖాళీ అవడం ఖాయమని అన్నారు. కేసీఆర్ ప్రభుత్వంలో గత పది సంవత్సరాలు గా రేషన్ కార్డులు ఇవ్వలేదని, డబుల్ బెడ్ రూమ్ ఇచ్చామని గొప్పలు చెప్పుకుంటున్న టిఆర్ఎస్ నాయ కులు మండలంలో 50, 60కి మించి ఇవ్వలేదని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతి పేదవాడికి ఇద్దరమ్మా ఇల్లు ఇచ్చిందని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర యూత్ కాంగ్రెస్ అధికార ప్రతినిధి విలాస్ రావు కాంగ్రెస్ నాయకులు కోట సమ్మయ్య, బుర్రి శివరాజ్, ఉస్మాన్ తదితరులు పాల్గొన్నారు

